మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ / వనపర్తి / జోగుళాంబ గద్వాల / నారాయణపేట

ఆత్మకూర్ అభివృద్ధి కోసం తక్షణ చర్యలు చేపట్టాలి కాంగ్రెస్ నేతల వినతి..

ఆత్మకూర్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త:నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా తాలుకా కేంద్రమైన ఆత్మకూర్ పట్టణ పూర్తిగా నష్ట పోయిన విషయాన్ని ప్రజాప్రతినిధులు గుర్తించి తక్షణమే ఆత్మకు అభివృద్ధి కోసం తక్షణ చర్యలు చేపట్టాలని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు రహమతుల్లా నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు తులసి రాజు యాదవ్ పరమేష్ రఘు తదితరులు ఆదివారం మక్తల్ పట్టణంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మరియు కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు మహబూబ్‌నగర్ పార్లమెంటు నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి చల్లా వంశీ చెంద్ రెడ్డిలకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు బ్రతిపత్రంలో పేర్కొన్న విషయాలను తక్షణమే అమలు చేయాలని ఆత్మకూర్ పట్టణంలో మినీ బస్ డిపో ఏర్పాటు చేయాలని నియోజకవర్గాల పునర్విభజనలో భాగంగా నష్టపోయిన ఆత్మకూర్ పట్టణాన్ని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చిన నేపథ్యంలో ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి రెవెన్యూ డివిజన్ ఏర్పాటు తక్షణమే ఏర్పాటు చేసే విధంగా చర్యలు చేపట్టాలని వారు కోరారు.అంతేకాకుండా పట్టణంలో మినీ స్టేడియం ఏర్పాటు చేసి క్రీడాకారులను ఉత్సాహపరిచేందుకు చర్యలు చేపట్టాలని వారు కోరారు. ఆత్మకూరు పట్టణంలో 100 పడ కల ఆసుపత్రి నిర్మాణం ఏర్పాటు చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే చేపట్టాలని వారు కోరారు.రానున్న గ్రామపంచాయతీ ఎన్నికల్లో కానీ దేశ సార్వత్రిక ఎన్నికల్లో గాని కాంగ్రెస్ పార్టీ గెలుపు పొందేందుకు అభివృద్ధి పనులు తక్షణమే చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారు కోరారు.ఈ మేరకు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చల్లా వంశీచంద్ రెడ్డి సానుకూలంగా స్పందించి తక్షణమే ప్రభుత్వానికి నివేదికలు అందజేసి ఆత్మకూర్ అభివృద్ధి కోసం చీరలు తీసుకుంటామని తెలిపినట్లుగా వారు వివరించారు.

మక్తల్ లో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరికి వినతి పత్రం అందజేస్తున్న ఆత్మకూర్ కాంగ్రెస్ నాయకులు

వెంకటేశ్వరస్వామి గోవిందా.. గోవిందా..!

- మన్యంకొండలో ఘనంగా వెంకటేశ్వరస్వామి రథోత్సవం
- స్వామివారిని దర్శించుకొన్న లక్షమంది భక్తులు
- హజరైన ఎమ్మెల్యే,కలెక్టర్,చల్లావంశీచందర్‌రెడ్డి
- భక్తులతో పోటెత్తిన మన్యంకొండ గిరులు
- దాసంగాలతో స్వామివారికి నైవేద్యాలు

స్వామివారి దర్శనానికి బారులు తీరిన భక్తులు

దేవరకద్ర,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: జిల్లాలోని పేరెన్నికగన్న మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం ఆదివారం తెల్లవారుజామున అంగరంగ వైభవంగా జరిగింది. ఈ పవిత్రఘట్టానికి జిల్లా నుండే గాక వివిధ రాష్ట్రాలనుండి కొన్ని వేల మంది భక్తులు మన్యంకొండకు తరలివచ్చారు. దాదాపు లక్షమంది భక్తులు ఈ ఉత్సవానికి వచ్చారని దేవస్థానం అధికారుల అంచనా.దీంతో దేవస్థానం భక్తజనసందోహంతో పులకించిపోయింది.రథోత్సవం సందర్భంగా మన్యంకొండ గిరులు హరినామశ్చరణతో మారుమొగిపోయాయి. స్వామివారి బ్రహ్మోత్సవాలు ఈ నెల 19న అంగరంగా వైభవంగా ప్రారంభమయ్యాయి. అందులోని ప్రధానఘట్టమైన రథోత్సవాన్ని అంగరంగవైభవంగా నిర్వహించారు. రథోత్సవం సందర్భంగా స్వామివారిని మెట్లమార్గం గూండా శోభాయమానంగా అలంకరించిన గరుఢవాహనంపై తేరుమైదానానికి పెద్దఊరేగింపుతో కాడగాల వెలుతురు,మిరుమిట్లు గొలిపే టపాసుల మద్య భ్యాండు,సన్నాయివాయిద్యాల మద్య హరినామస్మరనల మద్య తేరుమైదానానికి తీసుకవచ్చారు. అనంతరం వివిధ రకాలపూలు,రంగురంగు విధ్యుత్‌బల్బులతో సర్వాంగసుందరాంగా అలంకరించిన రథంపై ఉంచి రథోత్సవాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆలయ సాంప్రదాయం ప్రకారం ముందుగా రథం ముందు కుంభం పోసి ప్రత్యేక పూజల అనంతరం రథోత్సవానికి శ్రీకారం చుట్టారు. జిల్లా నలుమూలలనుండి తరలివచ్చిన భక్తులు స్వామివారి రథాన్ని లాగడానికి పోటీపడ్డారు. దీంతో దేవస్థానం పరిసరాలు జనసంద్రాన్ని తలపించాయి.ఈ కార్యక్రమాన్ని కన్నుల పండువలా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ అళహరి మధుసూధన్‌కుమార్‌తో పాటు అళహరి రామకృష్ణ,ఈఓ శ్రీనివాసరాజులు,ప్రధానపూజారులు రాజేశ్,నరసింహ్మయ్య,పాలక మండలి సభ్యులు,దేవస్థానం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

హాజరైన ఎమ్మెల్యే,కలెక్టర్ మన్యంకొండలో జరిగిన రథోత్సవానికి ఎమ్మెల్యే యెన్నెం శ్రీనివాస్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రవినాయక్,ఏఐసిసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లావంశీచందర్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం రథోత్సవంలో వారు పాల్గొన్నారు. రథోత్సవం ప్రారంభానికి ముందు స్వామివారి మహామంగళ హారతిని ఎమ్మెల్యే స్వయంగా దర్శనం కోసం భక్తులకు చూయించారు. అనంతరం రథోత్సవాన్ని ప్రారంభించారు. ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు. రథోత్సవం సందర్భంగా స్వర్ణాభరణ అలంరణలో స్వామివారు రథంపై ఊరేగుతూ భక్తకోటికి దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా స్వామివారు వివిధ బంగారు ఆభరణాలు,గులాబిపూలమాలల మద్య మెరసిపోయారు. ఈ నయనానందకర సుందరదృశ్యాన్ని చూసి భక్తులు భక్తిపారవశ్యంతో పులకించి పోయారు. ఈ సందర్భంగా భక్తులు చేసిన దైవనామస్మరణతో మన్యంకొండ తేరుమైదానం మారుమొగింది.అనంతరం స్వామి వారిని మళ్ళి గరుఢవాహనంపై గర్భగుడిలోకి తీసుకెళ్ళి అక్కడ కూడ వివిద పూజలతో పాటు ప్రత్యేక అభిషేకాలు,అర్చనలు నిర్వహించారు.మన్యంకొండ రథోత్సవం సందర్భంగా దేవస్థానానికి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చారు.

దాసంగాలతో స్వామివారికి నైవేధ్యాలు.. మన్యంకొండ బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆదివారం జిల్లానుండేగాక ఇతర రాష్ట్రాలనుండి భక్తులు మన్యంకొండకు అధికసంఖ్యలో తరలివచ్చి స్వామివారికి ప్రతీపాత్రమైన దాసంగాలను సమర్పించారు. కొంతమంది తలనీలాలు సమర్పించి తమ మొక్కులు తీర్చుకొన్నారు. కొంత మంది భక్తులు మొక్కుబడి ప్రకారం దేవస్థానానికి ఆవుదూడలను అందజేశారు. దేవస్థానం కోనేరులో పుణ్యస్నానాలు చేసి ఉదయం నుండి భక్తులు స్వామివారి దర్శనానికి బారులుతీరారు. దీంతో దేవస్థానం ప్రాంతం భక్తులతో కిటకిటలాడింది. దేవస్థానం దిగువకొండ,తేరుమైదానం,కోనేరు ప్రాంతాలలో భక్తుల రద్దీ ఎక్కువగా కనిపించింది. ఉత్సవాల సందర్భంగా మన్యంకొండలో వివిధ రకాల దుకాణాలు వెలిశాయి.

రథోత్సవంలో ఎమ్మెల్యే,కలెక్టర్,వంశీచందర్‌రెడ్డి

స్వామివారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే యెన్నెం

మన్యంకొండలో రథాన్ని లాగుతున్న భక్తులు

పూజలు చేస్తున్న చల్లావంశీచందర్‌రెడ్డి

హామీలను అమలు చేయకపోతే నిలదీయండి...

- కేసీఆర్ గొప్పతనం... గుంపు మేస్త్రీ పనితనంపై ప్రజలకు తెలియజేయాలి.
- కాంగ్రెస్, బీజేపీలకు పార్లమెంట్ ఎన్నికల్లో ఓట్లు అడిగే అర్హత లేదు.
- 2లక్షల ఉద్యోగాలు ఇవ్వకపోతే కాంగ్రెస్‌ను నిలదీస్తాం..
- నాగర్‌కర్నూల్ పార్లమెంటరీ ఎన్నికల సన్నాహక సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

సమావేశంలో మాట్లాడుతున్న కేటీఆర్

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:కాంగ్రెస్ ప్రజాపాలనపై రైతులను, ప్రజలను మార్పు బాగుందా అని ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త అడగాలని , కేసీఆర్ గొప్ప తనం, గుంపు మేస్త్రీ పని తనాన్ని ప్రజలకు వివరించాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి నిర్వహించిన నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హజరై మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఎన్నో అమలు కానీ హామీలు ఇచ్చి వాటిని అమలు చేసే దిక్కు లేదని ఆయన ఆరోపించారు. డిసెంబర్ 9న 2లక్షల రుణమాఫీ చేస్తానని నమ్మించి మార్చి 9 వస్తున్న రుణమాఫీ అమలుపై మాట్లాడకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. మార్చి 17తో వారు చెప్పిన 100 రోజులు పూర్తి అవుతాయని, అప్పుడు కాంగ్రెస్ బొందలు తొవ్వడానికి ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. అధికారంలోకి వచ్చి ఒక్క నోటిఫికేసన్ వేయకుండా బీఆర్ఎస్ ప్రభుత్వ హయంలో ఇచ్చిన నోటిఫికేషన్ల ఉద్యోగాలను భర్తీ చేస్తూ ఆ ఉద్యోఆలను తామే ఇచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారని ఆయన దుయ్యబట్టారు. 2 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ వాటిని భర్తీ చేయకపోతే ఉద్యమిస్తామన్నారు. తాము ఇచ్చిన 30వేల ఉద్యోగాలను చూపి పబ్బం గడుపుకుంటామంటే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు. కేసీఆర్ తెలంగాణ తెచ్చిన ముఖ్యమంత్రిగా చరిత్రలో శాశ్వతంగా గెలిచారని, రాష్ట్రానికి ముఖ్యమంత్రులు వస్తారు, పోతారు కానీ తెలంగాణ తెచ్చిన ముఖ్యమంత్రిగా చరిత్ర పుటల్లో ఉంటారన్నది రేవంత్‌రెడ్డి గుర్తుంచుకోవాలన్నారు. కేసీఆర్‌ను బీఆర్ఎస్ పార్టీని 100 మీటర్ల లోతులో బొంద పెడుతామని, నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని, నీకంటే పెద్ద తీస్మార్‌ఖాన్లకే ఆ పని కాలేదని, బుడ్డర్‌ఖాన్ నువ్వెంత అని కేటీఆర్ అన్నారు. కాంగ్రెస్‌కు అధికారాన్ని కట్టబెట్టిన ప్రజలు, రైతులు తప్పు చేశామన్న భావనను బహిరంగా వ్యక్త పరుస్తున్నారన్నారు. తెలంగాణ సాధన కోసం 14ఏళ్ల పాటు 100 కిలో మీటర్ల స్పీడుతో ఉద్యమించి తెలంగాణను సాధించామన్నారు. ఆ తర్వాత అదే స్పీడుతో పదేళ్ల పాటు తెలంగాణను అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో ముందుకు సాగామన్నారు. సాగు, తాగునీరు, సంక్షేమం, అభివృద్ధి సుపరిపాలనను అందించిన చరిత్ర ప్రజల కళ్ల ముందు ఉందన్నారు. ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన 6 గ్యారెంటీల అమలు సాధ్యమేనా, గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కుటుంబంలో ఇద్దరికి పెన్షన్, గృహలక్ష్మి పథకం క్రింద రూ.2500ల కోసం 1.65.18కోట్ల లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారన్నారు. లంక బిందెల కొరకు అర్ధరాత్రి దొంగలు తిరుగుతారని అసెంబ్లీలో సీఎం మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఎవరి చరిత్ర ఎంటో ప్రజలకు బాగా తెలుసునని కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో 1.24కోట్ల గ్యాస్ లబ్ధిదారులతో పాటు కోటికి పైగా ఉన్న మీటర్ల లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారని, 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజల పక్షాన ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామన్నారు. ఇంట్లో వాహనాలు, విలువైన వస్తువులు ఉంటే 6 గ్యారెంటీ పథకాలకు అనర్హులని, తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి మాత్రమే పథకాలు అందుతాయని ప్రజలను భయభ్రాంతులకు కాంగ్రెస్ పార్టీ గురి చేస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. గెలువక ముందు ఎలాంటి అంక్షలు విధించకుండా, గెలిచిక పథకాల అమలుకు ఎక్కడికక్కడ అంక్షలు విధించడం హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు.పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు పెంచిందని పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాయకులు బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ శాంతకుమారి, రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

సమావేశానికి హజరైన ప్రజలు

రైల్వే స్టేషన్లకు మహర్దశ..!

- నేడు అమృత్ భారత్ స్టేషన్ పథకానికి శ్రీకారం
- వర్చువల్ విధానంలో ప్రారంభించనున్న ప్రధాని మోడీ
- ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 3స్టేషన్లు ఎంపిక
- హర్షం వ్యక్తం చేస్తున్న ప్రయాణికులు

మహబూబ్‌నగర్ బ్యూరో, ఫిబ్రవరి 25, ప్రభాతవార్త: రైల్వే స్టేషన్ల లో మౌలిక వసతులతోపాటు ఫ్లైఓవర్, అండర్‌పాస్‌లు నిర్మించి మోడల్ స్టేషన్లుగా మార్చేందుకు కేంద్రం ప్రభుత్వం అమృత్ భారత్ స్టేషన్ల పథకానికి శ్రీకారం చుట్టింది. ఇందులో భాగంగా రాష్ట్రంలో 15కొత్త అమృత్ భారత్ స్టేషన్లు ప్రారంభించనుండగా ఉమ్మడి మహబూబ్‌నగర్‌లో 3 స్టేషన్లలో పథకం కింద అభివృద్ధి చేయనున్నారు. సోమవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానంలో ప్రారంభించన్నుట్లు సౌంత్ సెంట్రల్ రైల్వే జీఎం అరుణ్‌కుమార్ జైన్ వెల్లడించారు.

ఉమ్మడి జిల్లాలో మూడు స్టేషన్లు..
అమృత్ భారత్ రైల్వే స్టేషన్ పథకం కింద రాష్ట్రంలో 40 రైల్వే స్టేషన్లను రూ.5071 కోట్లతో ఆధునీకరించనున్నారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని షాద్‌నగర్, జడ్చర్ల, గద్వాల రైల్వే స్టేషన్లకు మంచి రోజులు రానున్నాయి. ఈ పథకంలో భాగంగా రైల్వే స్టేషన్లను ఆధునీకరిస్తారు. ప్రయాణికులకు సౌకర్యాలు మెరుగుపరుస్తారు. ఈ మూడు స్టేషన్ల పరిధిలో ఫ్లై ఓవర్‌తోపాటు, అండర్‌పాస్‌లు నిర్మించనున్నారు. ఈమేరకు మోడీ వర్చువల్ విధానంలో పథకం ప్రారంభించనున్నారు. ఇప్పటికే హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్ వరకు డబ్లింగ్ పనులు పూర్తయ్యాయి. కేంద్రం ప్రభుత్వ పథకంలో రైల్వే స్టేషన్లలో మౌలిక వసతులు మెరుగుపడనుండడంతో స్థానికులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

మోడీ హయాంలో అత్యున్నత స్థాయికి..

నరేంద్ర మోడీ హయాంలోనే అభివృద్ధి వేగవంతంగా జరుగుతుంది. ఏ రంగంలో అయినా అభివృద్ధి అనేది ఎక్కువ సమయం లేకుండా అతి చౌకలో చేయడం బీజేపీ ప్రభుత్వ హయాంలోనే సాధ్యం. ఇదే విధానంలో బీజేపీలోని అన్ని శాఖలు పని చేస్తున్నాయి. అమృత్ భారత్ స్టేషన్ కింద దేశంలోని అనేక రైల్వే ఆధునికీకరణ చేస్తున్నారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిధిలోని షాద్‌నగర్, జడ్చర్ల రెండు స్టేషన్లు ఎంపిక కావడం సంతోషంగా ఉన్నది. మనమంత చాలా అదృష్టవంతులం. ఇలాంటి ఎన్నో కార్యక్రమాలు ముస్ముందు మరిన్న రానున్నాయి. 2047 నాటికి దేశాన్ని మొదటి స్థానంలో నిలపడమే లక్ష్యంగా మోడీ ముందుకు సాగుతున్నారి. తప్పకుండా అత్యున్నత స్థాయికి తీసుకెళ్తారు. ఆ నమ్మకం అందరిలోనూ కలిగింది.

- బండారి శాంతికుమార్, బీజేపీ రాష్ట్ర కోశాధికారి

కాంగ్రెస్ పార్టీ నుండి ఎంపి అభ్యర్థి ప్రకటనపై ఉత్కంఠ..!

- నాగర్‌కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ టికెట్ రేసులో మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మాజీ ఎంపి మల్లురవి, మాజీ ఎంపి మంద జగన్నాథం
- ఎంపి టికెట్ కోసం పట్టు బట్టిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, మంద జగన్నాథం
- కాంగ్రెస్ ఎంపిగా సంపత్‌కుమార్ భారీ మెజార్టీతో గెలుపు ఖాయమంటున్న నడిగడ్డ నియోజకవర్గాల కాంగ్రెస్ శ్రేణులు
- పార్లమెంట్ పరిధిలో 5 నియోజకవర్గాలలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేల గెలుపు
- నడిగడ్డ నుండి బిఆర్ఎస్, బిజెపి పార్టీల నుండి సంపత్‌కుమార్‌కు భారీగా క్రాస్ ఓటింగ్ వస్తుందని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల ఆశలు
- ఎంపి అభ్యర్థి గెలుపుకోసం నియోజకవర్గాలలో కొనసాగుతున్న సన్నాహక సమావేశాలు
- మరో 15 రోజుల్లో ఎంపి ఎన్నికలకు కేంద్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీకి ఏర్పాట్లు

ఇటిక్యాల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థులుగా ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్. ఇటీవల ఢిల్లీలో అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టి ఆ పదవికి రాజీనామా చేసిన మాజీ ఎంపి మల్లురవి, సీనియర్ నాయకుడు ఇదే పార్లమెంట్ నుంచి నాలుగు సార్లు ఎంపిగా పని చేసిన మాజీ ఎంపి మంద జగన్నాథం పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి.మరో 15 రోజుల్లో కేంద్ర ఎన్నికల సంఘం ఎంపి ఎన్నికలను నిర్వహించేందుకు గాను నోటిఫికేషన్ జారీ చేస్తుండగా మరికొన్ని రోజుల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిని ఎంపిక చేసి ప్రకటించేందుకు గాను నోటిఫికేషన్ జారీ చేస్తుండగా మరికొన్ని రోజుల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థిని ఎంపిక చేసి ప్రకటించేందుకు అధిష్టానం సిద్ధమవుతున్నట్లు తెలుస్తుంది. నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుంచి కాంగ్రెస్ పార్టీ తరపున ఎంపి అభ్యర్థిగా ఉన్నత విద్యావంతుడు, రాజకీయ అనుభవం, పార్టీ హై కమాండ్‌కు నమ్మకంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి సన్నిహితంగా పార్టీని నమ్ముకుని పార్టీ కోసం పనిచేసి ఇటీవల జరిగిన ఎన్నికల్లో అలంపూర్ నుండి ఓటమి చెందిన ఏఐసిసి కార్యదర్శి, అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ పార్టీ అధిష్టానం తనకే టికెట్ ఇస్తుందని ఈసారి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ స్థానం నుండి ఎంపి ఎన్నికల్లో తనను భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని సంపత్‌కుమార్ అభిప్రాయపడుతున్నారు. అదేవిధంగా కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు, మాజీ ఎంపి మల్లురవి ఇటీవల ఢిల్లీలో అధికార ప్రతినిధిగా బాధ్యతలు చేపట్టి ఎంపి టికెట్ ఆశిస్తూ తన పదవికి రాజీనామా చేసి ఆ రాజీనామా పత్రాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పంపించినట్లు కూడా మూడు రోజుల క్రితం జడ్చర్ల విలేఖరుల సమావేశంలో మల్లురవి వెల్లడించిన విషయం తెలిసిందే. మరోవైపు సీనియర్ నాయకుడు నాలుగుసార్లు ఎంపిగా పనిచేసి అనుభవమున్న నాయకుడు మాజీ ఎంపి మంద జగన్నాథం సైతం కాంగ్రెస్ ఎంపి టికెట్ కోసం తనకే వస్తుందని ధీమాగా ఉన్నారు. నాగర్‌కర్నూల్ కేటాయించిన అభ్యర్థి భారీ మెజార్టీతో గెలిచేందుకు అన్ని అవకాశాలు ఉండడంతో టికెట్ కోసం ముగ్గురు నేతలు అధిష్టానంపై ఒత్తిడి తెస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే గత ఎన్నికల్లో నాగర్‌కర్నూల్ పార్లమెంట్ పరిధిలో 7 అసెంబ్లీ నియోజకవర్గాలు ఉండగా 5 నియోజకవర్గాలు కొల్లాపూర్,వనపర్తి, నాగర్‌కర్నూల్, అచ్చంపేట, కల్వకుర్తి అసెంబ్లీ స్థానాలలో కాంగ్రెస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. అలంపూర్, గద్వాల రెండు నియోజకవర్గాలు మాత్రమే ప్రతిపక్ష బిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేలుగా గెలుపొందారు. ఈ నేపథ్యంలోనే కాంగ్రెస్ టికెట్‌పై ఎంపిగా పోటీ చేసిన అభ్యర్థి గెలిచేందుకు గెలిపించేందుకు కూడా కాంగ్రెస్ ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉన్నారు. పార్టీ అధిష్టానం సంపత్‌కుమార్‌కు టికెట్ కేటయించినట్లయితే నడిగడ్డ నుండి పార్టీలకతీతంగా ముందుకు వచ్చి సంపత్‌కుమార్‌కు భారీగా ఓట్లు పడే అవకాశం ఉంటుందని కాంగ్రెస్ శ్రేణులు, ఇతర పార్టీల నేతలు, కార్యకర్తలు చర్చించుకుంటున్నారు. అలంపూర్ నుండి అసెంబ్లీ ఎన్నికలలో సంపత్‌కుమార్ ఓటమి కావడం వల్ల నియోజకవర్గ ప్రజలు చేసిన పొరపాటు వల్ల ఈసారి ఎంపి ఎన్నికల్లో అధిష్టానం సంపత్‌కుమార్‌కు అవకాశం కల్పిస్తే నడిగడ్డ నియోజకవర్గాల నుండి భారీగా మెజార్టీ ఇచ్చేందుకు గ్రామాలలో ఎక్కడ చూసినా ఓటర్లు చర్చించుకుంటున్నారు. 2 నెలల క్రితం జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో అలంపూర్ నియోజకవర్గం నుండి సంపత్‌కుమార్ ఎమ్మెల్యేగా గెలిచినట్లయితే రాష్ట్ర మంత్రిగా అయ్యేవారని నడిగడ్డ మరింత అభివృద్ధి చెందేందుకు అవకాశం ఉండేదని నడిగడ్డ ప్రజలు అంతర్మథనం పడుతున్నారు. అందుకే గత ఎమ్మెల్యే ఎన్నికల్లో చేసిన పొరపాటు ఈసారి నడిగడ్డకు చెందిన కాంగ్రెస్ పార్టీ నుండి సంపత్‌కుమర్, మాజీ ఎంపి మందజగన్నాథంలలో టికెట్ ఎవరికిచ్చిన కాంగ్రెస్ పార్టీకి - మిగతా2లో..

భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మోడీని మళ్లీ గెలిపించాలి..

- అవినీతి ఆరోపణలేని స్వచ్ఛమైన పాలన నరేంద్ర మోదికి సాధ్యం
- కాంగ్రెస్ పార్టీకి ఓటు మూసీ నదిలో వేసినట్లే
- బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి

వనపర్తి ప్రతినిధి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారాలంటే మూడోసారి ప్రధానమంత్రి నరేంద్రమోడీని గెలిపించాలని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బంగారు శృతి అన్నారు. బిజెపి కృష్ణమ్మ క్లస్టర్ విజయసంకల్పయాత్రలో భాగంగా ఆదివారం లక్ష్మి కృష్ణ గార్డెన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి క్లస్టర్ ఇంచార్జి కుమారి బంగారు శృతి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పదేళ్ల పాలనలో కేంద్ర మంత్రులు వారి వ్యక్తిగత సిబ్బంది, బ్యూరో క్రాట్స్ పైన కానీ ఒక్క అవినీతి ఆరోపణలేని స్వచ్ఛమైన పాలన నరేంద్ర మోడీకే సాధ్యమని ఆమె పేర్కొన్నారు. వనపర్తి ప్రజల చిరకాల వాంఛ అయిన రైల్వే లైన్ కొరకు ప్రధాని నరేంద్ర మోడీ దోర్నకల్ నుండి గద్వాల్ వరకు రైల్వే లైన్ సర్వే కోసమై రూ.703 కోట్ల నిధులు విడుదల చేశారని, రూ.5530 కోట్ల నిధులతో రైల్వే లైన్ నిర్మాణం పూర్తి కాబోతుందన్నారు. నాగర్‌కర్నూల్ పార్లమెంటులో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్, కొల్లాపూర్‌లో ఆసియా ఖండంలోనే మొట్టమొదటి కేబుల్ బ్రిడ్జి సోమశిల టు సిద్దేశ్వరం కేంద్ర ప్రభుత్వం నిర్మించబోతున్నదని ఆమె వివరించారు. అదే విధంగా తెలంగాణ రాష్ట్రరాజధాని హైదరాబాద్ చుట్టూ రీజినల్ రింగ్ రోడ్డుకు అయ్యే వ్యయాన్ని కేంద్ర ప్రభుత్వం భరించనున్నదని, రీజినల్ రైల్ రింగ్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం సర్వే చేపట్టిందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాలుగు పార్లమెంటు సభ్యులు గెలిస్తే రూ.9 లక్షల కోట్ల కేంద్ర నిధులు ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం 17 బిజెపి ఎంపీలు గెలిస్తే తెలంగాణ రాష్ట్రం ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో ప్రజలంతా ఆలోచించి ఫిర్ఏక్ బార్ మోదీ సర్కార్ నినాదంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీని మూడవసారి ప్రధాని కావడానికి మద్దతుగా నిలబడాలని కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి బిజెపి ఎంపీ అభ్యర్థుల

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

అలంపూర్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: ఉండవల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 1994.95 లో పదోతరగతి చదివిన విద్యార్థులు స్థానిక పాఠశాలలో ఆదివారం ఒకే వేదికపై చేరుకుని సందడి చేశారు. వివిధ ప్రాంతాల్లో ఆయా రంగాల్లో స్థిరపడిన వారంతా దాదాపు మూడు దశాబ్దాల తర్వాత కలుసుకున్నారు. చిన్ననాటి స్నేహితులు నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. పూర్వ విద్యార్థులంతా ఒకే చోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే విజయుడు ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ తాను చదువుకున్న పాఠశాలలో తోటి చిన్ననాటి స్నేహితులు కలుసుకోవడం చాలా ఆనందంగా ఉందని తెలిపారు. విద్యాబుద్ధులు నేర్పించిన గురువులను సన్మానించారు.

వాల్మీకి గుడి ప్రతిష్ట కోసం 25 వేల విరాళం ..

మల్దకల్ గ్రామ వాల్మీకులకు విరాళం ఇచ్చిన ఎంపిటిసి నీలి లక్ష్మీ శ్రీనివాసులు

ఇటిక్యాల ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: గద్వాల్ జిల్లా మల్దకల్ మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కోసం ఆ గ్రామ వాల్మీకుల విన్నపం మేరకు ఆదివారం ఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మి శ్రీనివాసులు 25వేల రూపాయలు విరాళం అందజేశారు. ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ సూచన మేరకు ములకల మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కోసం వాల్మీకి సంఘం నాయకులకు ఎర్రవల్లి ఎంపిటిసి నీలి లక్ష్మిశ్రీనివాసులు 25వేలరూపాయల విరాళం అందజేశారు. ఏఐసీసీ కార్యదర్శి అల్లంపూర్ మాజీఎమ్మెల్యే సంపత్‌కుమార్ సూచన మేరకు ములకల మండల కేంద్రంలో వాల్మీకి విగ్రహ ప్రతిష్ట కోసం వాల్మీకి శ్రీనివాసులు 25 వేల రూపాయలు వారికి అందజేశారు.

రాష్ట్రస్థాయి పోటీలలో డోకూర్ విద్యార్థి ప్రతిభ

దేవరకద్ర,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: జాతీయ సైన్స్ దినోత్సవ రాష్ట్రస్థాయి పోటీలలో దేవరకద్ర మండలం డోకూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి ప్రతిభ కనబరిచాడు. ఈ నెల 12న నిర్వహించిన జిల్లా స్థాయి పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణ..ప్లాస్టిక్ రహిత ప్రపంచం అన్న అంశంపై రాష్ట్ర స్థాయిలో పోటీలు నిర్వహించగా అందులో డ్రాయింగ్ పోటీలలో డోకూర్ జిల్లా పరిషత్ పాఠశాల విద్యార్థి సాయిచరణ్‌తేజ్ తన ప్రతిభను ప్రదర్శించి గెలుపెందాడు. అయితే ఈ నెల 28న వరంగల్ రీజినల్ సైన్స్ సెంటర్‌లో నిర్వహించే జాతీయ సైన్స్ దినోత్సవం రోజున జరిగే ఓ కార్యక్రమంలో అక్కడ రాష్ట్ర అధికారుల చేతుల మీదుగా సాయిచరణ్‌తేజ్ బహుమతి అందుకోనున్నాడు. ఈ సందర్భంగా ప్రతిభ కనబరచిన విద్యార్థికి పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బలరాం, గైడ్ ఉపాధ్యాయురాలు చందన, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్థులు అభినందించారు.

ఘనంగా ద్వాదశ జ్యోతిర్లింగాల శివమహాపడిపూజ

దేవరకద్ర,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: దేవరకద్ర మండలం కౌకుంట్లలో ఆదివారం ద్వాదశజ్యోతి ర్లింగాల శివమహాపడిపూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. స్థానిక సూరక్క గీత పురుషోత్తం ఇంట్లో ఈ పూజా కార్యక్రమాన్ని సాంప్రదాయరీతిలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి మఠం సూరేశ్‌స్వామి అధ్వర్యంలో శివలింగానికి పంచామృతాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ఒక్కొక్క జ్యోతిర్లింగానికి మహాన్యాస రుద్రాభిషేకం పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే రుద్రం, నమకం, చమకంలతో మహాన్యాస అభిషేకం నిర్వహించారు. గణపతిపూజ, పార్వతిదేవి, గౌరిపూజలను నిర్వహించారు. గ్రామదేవతలకు కాయకర్పూర పూజ నిర్వహించారు. లింగాష్టకం, శివాష్టకం, బిల్వాష్టకం, శరణుగోశ తదితర పూజలు నిర్వహించారు. జ్యోతిర్లింగాలకు మహామంగళహారతి పూజ నిర్వహించారు. అలాగే శివస్వాములకు భిక్ష కార్యక్రమాన్ని కూడ నిర్వహించారు. గ్రామస్థులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కౌకుంట్ల, గోపన్‌పల్లి, రాజోళి, ఇస్రంపల్లి, వెంకంపల్లి, దాసర్‌పల్లి గ్రామాలకు చెందిన దాదాపు 100 మంది శివస్వాములతో పాటు ఆయా గ్రామాల ప్రజలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

సన్నాహక సమావేశాలకు హాజరవుతున్న కేటీఆర్‌కు ఘన స్వాగతం..

కల్వకుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: నాగర్‌కర్నూల్ జిల్లాలో పార్లమెంట్ సన్నాహక సమావేశాలకు హాజరవుతున్న బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌ను కల్వకుర్తి మున్సిపాలిటిలోని కొట్ర ఎక్స్ రోడ్డు వద్ద మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం ఘన స్వాగతం పలికారు. కేటీఆర్ కొద్ది సేపు పార్టీ కార్యకర్తలతో ముచ్చటించి అచ్చంపేటకు బయలుదేరారు. కేటీఆర్‌కు స్వాగతం పలికిన వారిలో మున్సిపల్ వైస్ చైర్మన్ షాహేద్, కౌన్సిలర్లు, బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివి...

- లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నూతన సీఐ, ఎస్ఐలకు ఘన సన్మానం

- కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్

కల్వకుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని కల్వకుర్తి లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ అన్నారు. ఆదివారం కల్వకుర్తి పట్టణంలోని సీఐ కార్యాలయంలో సీఐ నాగరాజు, ఎస్ఐ మాధవరెడ్డిలను లయన్స్‌క్లబ్ కల్వకుర్తి ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో సన్మానించి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా లయన్స్‌క్లబ్ అధ్యక్షులు కలిమిచెర్ల రమేష్ మాట్లాడుతూ సమాజ పరిరక్షణలో పోలీసులు నిరంతరం శ్రమిస్తారని, పోలీసులు ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండాలన్నారు. లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని సీఐ కొనియాడారు. సన్మానించిన వారిలో ప్రధాన కార్యదర్శి చిగుళ్లపల్లి శ్రీధర్, కోశాధికారి గోవిందు శ్రీనివాస్, ఆర్గనైజింగ్ సెక్రటరి మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, మెంబరిషిప్ కమిటీ చైర్మన్ గుబ్బ కిషన్, తర్నికల్ శ్రీనివాస్, ప్రచార కార్యదర్శి అప్పాయిపల్లి శ్రీనివాస్, దుగ్గి వెంకటేష్, జూలూరు సత్యం, సురేందర్‌రెడ్డి, పూరి రమేష్, రవిగౌడ్, గణేష్ తదితరులు ఉన్నారు.

కొనసాగుతున్న ముంపు గ్రామ బాధితుల దీక్ష....

రేవల్లి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : మండల పరిధిలోని బండరావిపాకుల గ్రామం గత కొన్ని రోజుల నుండి దీక్ష చేస్తున్న అధికారుల నుండి ఎలాంటి సమాచారం లేదని అధికారుల తీరుకు నిరసనగా బాధితులు ఆదివారం దీక్ష చేస్తూ వారి నిరసనను తెలియజేశారు. 36 నెలల నుండి తిరుగుతున్న మాకు పునరావాసం డబ్బులు మరియు కొత్త గ్రామంలో ఇండ్ల స్థలాలు ఇవ్వడంలేదని పాత గ్రామంలో దొంగల బెడద ఉందని మాకు భద్రత కల్పించాలని వారు కోరారు. ఈ దీక్ష సుకుమార్ రెడ్డి నల్లబోతుల సాంబశివుడు గ్రామస్తులు పాల్గొన్నారు. అధికారులు పది రోజులుగా బాధితులను పట్టించుకోవడంలేదని రోజులు గడుస్తున్న సమస్యను పరిష్కరించే వరకు దీక్ష కొనసాగుతుందని తెలిపారు.

ప్రత్యేక ప్రణాళికతో పదికి తుది మెరుగులు..

100శాతం ఉత్తీర్ణతే లక్ష్యంగా కార్యాచరణ

జిల్లా గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం అధ్యక్షులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి



వెల్టూరు హైస్కూల్లో రివిజన్ టెస్టులు రాస్తున్న విద్యార్థులు

ఉప్పునుంతల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : జిల్లా విద్యాశాఖ అధికారి ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు పదవ తరగతి విద్యార్థుల కోసం ప్రత్యేక ప్రణాళికతో వార్షిక పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధన లక్ష్యంగా పది విద్యార్థులను పరీక్షలకు ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సంసిద్ధం చేస్తున్నారు. మండలంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పునుంతలలో ఇంగ్లీష్ మాధ్యమంలో 36 మంది తెలుగు మాధ్యమంలో 20 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కంసానిపల్లిలో 18 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పెనిమిళ్ల 21 మంది, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వెల్టూరులో 23 మంది, స్థానిక కస్తూర్బా విద్యాలయంలో 48 మంది విద్యార్థినిలు పదవ తరగతి వార్షిక పరీక్షల కోసం ప్రిపేర్ అవుతున్నారు. డిసెంబర్ చివరి నాటికి పదవ తరగతి సిలబస్ పూర్తిచేసి, జనవరి మొదటి వారం నుండి రివిజన్ క్లాసులు బోధిస్తున్నారు. 100 శాతం ఉత్తీర్ణత సాధించేందుకు ఉదయం 8.30 గం.ల నుండి 9.30 గం.ల వరకు అదేవిధంగా సాయంత్రం 4 గం.ల నుండి 5 గం.ల వరకు ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నారు. జనవరి 30 నుండి జిల్లా కేంద్రం నుండి పంపిణీ చేసిన పరీక్ష ప్రశ్నా పత్రాలను మధ్యాహ్నం మూడున్నర నుండి 5 గం.ల వరకు రివిజన్ టెస్టులను నిర్వహిస్తున్నారు. పదవ తరగతి విద్యార్థులకోసం రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న లక్ష్య కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. ఆయా పాఠశాలల్లో హెచ్ఎంలు పదవ తరగతి విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాలను నిర్వహించి, విద్యార్థులు ఇంటి వద్ద పరీక్షలకు ప్రిపేర్ అయ్యే విధంగా తల్లిదండ్రులు సహకరించాలని కోరుతున్నారు. వారాంతపు పరీక్షలు మాసవారి పరీక్షలు ఎప్పటికప్పుడు నిర్వహించి వాటిని మూల్యాంకనం చేసి విద్యార్థుల ప్రగతి నివేదికలను ఉన్నతాధికారులకు, తల్లిదండ్రులకు తెలియపరుస్తున్నారు. మార్చి 21 నుండి 10వ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానుండడంతో ఫిబ్రవరి మాసం నుండి 40 రోజుల ప్రత్యేక ప్రణాళిక అమలు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. మెరుగైన ఫలితాల కోసం సబ్జెక్టు నిపుణుల ద్వారా ప్రత్యేక తరగతులను నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. మానసికంగా పరీక్షలకు సిద్ధమయ్యేందుకు అందుబాటులో ఉన్న మానసిక నిపుణుల ద్వారా వారికి తగిన సలహాలను, సూచనలను ఇస్తున్నట్లు హెచ్ఎంలు చెప్పారు. ఉదయం,సాయంత్రం వేళల్లో విద్యార్థుల దాతల సహాయంతో అల్పాహారాన్ని ఏర్పాటు చేయుటకు కృషి చేస్తున్నామని ఆయా పాఠశాలల హెచ్ఎంలు వెల్లడించారు. మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రంలో ఆయా ఉన్నత పాఠశాలల నుండి 118, కస్తూర్బా విద్యాలయం నుండి 48 మంది విద్యార్థినిలు పదవ తరగతి వార్షిక పరీక్షల కు హాజరు కానున్నారని గెజిటెడ్ ప్రధానో పాధ్యాయులు జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి లక్ష్య ప్రోగ్రాం అన్ని ఉన్నత పాఠశాలలో అమలు చేస్తున్నాం. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా డిజిటల్ పాఠాలను బోదిస్తున్నాం. జిల్లాలో 100 శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం అందరి సహకారంతో కృషి చేస్తున్నాం.

జిల్లా గెజిటెడ్ హెచ్ఎంల సంఘం అధ్యక్షుడు షేక్ జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి

విద్యార్థులకు పరీక్షా విధానం పట్ల అవగాహన కల్పిస్తున్నామని, ఇందుకోసం తల్లిదండ్రులతో సమావేశం నిర్వహించి విద్యార్థులను ఇంటి వద్ద పరీక్షలకు ప్రిపేర్ అయ్యేలా చూడాలని కోరుతున్నాం...

మండల నోడల్ అధికారి, కంసాన్‌పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గెజిటెడ్ హెచ్ఎం చంద్రశేఖర్

కాంగ్రెస్ పార్టీని విమర్శించే అర్హత బీజేపీకి లేదు..

- ఉమ్మడి పాలమూరుకు బీజేపీతో ఒరిగిందేమి లేదు..

- బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి

కల్వకుర్తి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: 10 సంవత్సరాల పాటు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పటికి ఉమ్మడి పాలమూరుకు ఎలాంటి అభివృద్ధి చేపట్టలేదని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ విజయ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు. కల్వకుర్తి పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ వల్ల ఉమ్మడి పాలమూరుకు ఒక్క కొత్త ప్రాజెక్టు తెచ్చిన పాపన పోలేదని దుయ్యబట్టారు. జిల్లాలో ఎంతో మంది ఉన్నత చదువులు చదివి కూలీలుగా మారుతున్న నిరుద్యోగ యువత ఇతర ప్రాంతాలకు వలస కూలీలుగా వెళ్లారే తప్ప వారి సంక్షేమానికి బీజేపీ పార్టీ ఏనాడు ఎలాంటి కృషి చేయలేదన్నారు. బీజేపీ కేవలం మతోన్మాదలను, విద్వేషాలతో నింపి పదవులు పొందాలని చూస్తున్నారని, కాంగ్రెస్‌పార్టీని విమర్శించే స్థాయి బీజేపీ పార్టీకి లేదని హితవు పలికారు. కాంగ్రెస్ ప్రజా పాలనలో ప్రజల్లో పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేక ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కాంగ్రెస్ రెండు ఎంపీ సీట్లు గెలిచి బీఆర్ఎస్, బీజేపీకి డిపాజిట్లు లేకుండా చేస్తామన్నారు. బీజేపీ పార్టీ చేసే సంకల్ప యాత్రలో ప్రజలు లేక అక్రోశంతో కాంగ్రెస్‌పై విమర్శలు చేస్తున్నారన్నారు. ఉమ్మడి జిల్లాలో ఉన్న జూరాల, భీమా, కోయిల్‌సాగర్, కల్వకుర్తి, నెట్టెంపాడు ఎత్తిపోతల ప్రాజెక్టులతో లక్షల ఎకరాలు సస్యశ్యామలవుతున్నాయంటే అది కేవలం కాంగ్రెస్ పుణ్యమేనన్న విషయాన్ని బీజేపీ మరవద్దన్నారు.

రాబోవు పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి పాలమూరు జిల్లాలోని 2 ఎంపీ సీట్లను కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంటుందని, రాహుల్‌గాంధీ కాబోయే ప్రధాని అని ధీమా వ్యక్తం చేశారు. విలేకరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు చిమ్ముల శ్రీకాంత్‌రెడ్డి, జిల్లా నాయకులు మిర్యాల శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు పుస్తకాల రాహుల్, తలసాని శ్రీధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, జంగయ్యగౌడ్, బాలరాజు, మాలిక్, భరత్, సుదర్శన్ తదితరులు ఉన్నారు.

పేద కుటుంబాలకు అభిమన్యుడి అండ

వివాహాలకు ఆర్థిక సహాయం అందజేస్తున్న దృశ్యం

రాజాపూర్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : రాజాపూర్ మండల పరిధిలోని పేద కుటుంబాలకు ప్రతినిత్యం అభిమన్యురెడ్డి అండగా నిలుస్తున్నారు. మండల పరిధిలోని ప్రతినిత్యం వివిధ గ్రామాలలో జరుగుతున్న వివాహాలకు అంత్యక్రియలకు పేద కుటుంబాలకు అభిమన్యురెడ్డి అండగా నిలుస్తున్నారు. ఆదివారం మండల పరిధిలోని గుండ్లపొట్లపల్లి గ్రామానికి చెందిన గోనెల కృష్ణయ్య కూతురు వర్ష (మేఘన) వివాహానికి పదివేల రూపాయలు, ఫల్గుగుట్ట తండాకు చెందిన జటావత్ సీతారాంనాయక్, కూతురు భార్గవి వివాహానికి పదివేల రూపాయలు, యువసేన నబ్యుల ద్వారా ఆర్థిక సహాయాన్ని బీఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి అందించారు. కార్యక్రమంలో ఎంపిటిసి రఘునందన్, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు ధార రమేష్, బీఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా ప్రధాన కార్యదర్శి శ్రీను, శేఖర్, రవికుమార్, శివకుమార్, విఘ్నేష్, నర్సింహులు, గోపాల్, యాదయ్య, వెంకటయ్య, కవిత రాంగోపాల్, పరమేష్, మున్యమోహన్, రాజు, పవన్, హరిబాబు, చిన్న హన్మంతు, హరి, మంజునాథ్, శివ, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మీ శాఖలో మీరు చేసిన సేవలు గొప్పవి

సన్మానంలో పలువురు అభినందనలు .. హాజరైన దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి

సన్మాన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే జీఎంఆర్

కొత్తకోట ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: ఎక్సైజ్ శాఖలో మీరు చేసిన సేవలు చాలా గొప్పవని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి అభివర్ణించారు. ఆదివారం కొత్తకోట పట్టణ కేంద్రంలో బీపీ ఆర్ గార్డెన్‌లో కొత్తకోట ఎక్సైజ్ సిఐగా విధులు నిర్వహించిన ఓంకార్ బదిలీపై హైదరాబాద్ వెళ్తున్న సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్సైజ్ సిఐగా ఉండి కరోనా కష్టకాలంలో కరోనా బాధితులను ఆదుకున్నాడని గుర్తు చేశారు. అలాగే తాండలలో సారా నిషేదంపై ప్రత్యేక శ్రద్ధ వహించి తండావాసులతో అవగాహన కల్పించి సారా నిషేదంపై ఉక్కుపాదం మోపారని గుర్తు చేశారు. ఉద్యోగం చేసే చోటు ప్రేమాభిమానాలు ఉండాలని సూచించారు. విధులే కాకుండా సమాజం పట్ల అవగాహన సామాజిక సేవభావన కలిగి ఉండాలని తెలిపారు. కొత్తకోటలో సుదీర్ఘ కాలం పని చేసి అందరి అభిమానులు సంపాదించుకో వడం గొప్ప విషయమన్నారు. 7 సంవత్సరలు కొత్తకోట సర్కిల్ లో పనిచేసి ఎలాంటి అవినీతి మచ్చ లేకుండా బదిలీపై వెళ్లడం అభినందించతగ్గ విషయమన్నారు. అనంతరం గౌడ సంఘం ఆధ్వర్యంలో గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రాచాల యుగేందర్ గౌడ్, జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, గాడిల ప్రశాంత్ , భీమ్‌రెడ్డి, అయ్యన్న, హోటల్‌రాజు, కాంగ్రెస్ నాయకులు వేముల శ్రీనివాస్ రెడ్డి, ఎల్లంపల్లి నరేందర్‌రెడ్డి మిషేక్ , వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షుడు భీమన్న నాయుడు, గౌడ సంఘం సభ్యులు శేఖర్ గౌడ్, తిరుపతన్న గౌడ్, తదితరులు ఉన్నారు.

సిఐని సన్మానిస్తున్న జర్నలిస్టులు

అపూర్వం పూర్వ విద్యార్థుల సమ్మేళనం..

1997,98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు

బిజినేపల్లి,ఫిబ్రవరి25 ప్రభాతవార్త: వారంతా చిన్ననాటి స్నేహితులు... ఒకేచోట చదువుకున్నారు. పదో తరగతి పూర్తయ్యాక కొంతమంది ఉద్యోగాల్లో స్థిరపడగా, మరికొంత మంది వ్యాపారం, ఇతర రంగాల్లో కొనసాగుతున్నారు. పాలెం తోటపల్లి సుబ్రహ్మణ్యం మెమోరియల్ హైస్కూల్ 1997,98 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థినీ, విద్యార్థులు ఆదివారం పాలెం శ్రీ బాలాజీ గార్డెన్స్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. అంతకు ముందు తోటపల్లి సుబ్రహ్మణ్యం కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆత్మీయ పలకరింపులు, ఆలింగనాల నడుమ నాటి మధుర స్మృతులను నెమరేసుకున్నారు. విద్యాబుద్ధులు నేర్పిన గురువులు హనుమంతరావు, జగన్నాథ్‌రెడ్డి, గోపాలస్వామి, రామయ్యలకు శాలువాతో ఘనంగా సన్మానించారు. 80మంది పూర్వ విద్యార్థులందరూ ఒకేచోట చేరువవడంతో సందడి నెలకొంది. ఇక నుంచి టచ్‌లో ఉండాలంటూ ఫోన్ నంబర్లు తీసుకోవడంతో పాటు ఈ మధుర జ్ఞాపకాలను తమ తమ సెల్‌ఫోన్లలో బంధించుకున్నారు. విద్యార్థి దశలో మరపరాని జ్ఞాపకాలను నెమరు వేసుకునే ఆత్మీయ సమ్మేళనం ఎన్నటికి మరువలేనిదని పలువురు పూర్వ విద్యార్థులు అన్నారు. సుమారు 25 ఏళ్ల క్రితం చదువుకున్న పూర్వ విద్యార్థులంతా ఒకేచోట చేరి ఆత్మీయ పలకరింపులతో యోగక్షేమాలు తెలుసుకుంటూ ఆనందంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడిపారు. ఉదయం నుంచి సాయంత్రం వరకూ సంతోషంగా గడి పారు. పాఠశాల అభివృద్ధికి కృషి చేద్దామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతామంటూ తోటి విద్యార్థులకు ఉపయోగపడతామంటూ తీర్మాణాలు చేసుకున్నారు. పలువురు గురువులు మాట్లాడుతూ తమ ఆత్మీయ నేస్తాలకు ఏదైనా ఆపద వచ్చిందంటే, కష్టాల కడలిలో కూరు కుపోయారంటే, ముందు వెనక ఆలోచించకుండా మేమున్నామని భరోసా ఇచ్చే మిత్రులు దొరకడం నిజంగా అదృష్టంగా భావించవచ్చని చెప్పారు. ఒకరకంగా చెప్పాలంటే ఈపూర్వవిద్యార్థుల సమ్మేళనం ఒక అపురూపమైన కలయికగా చెప్పవచ్చని ఎంత ఎత్తుకు ఎదిగినా చిన్ననాటి మిత్రులు ముందు ఎదుగుదల కనిపించదని వివరించారు. ఇలాంటి కార్యక్రమాలను అందరు తప్పనిసరిగా స్వాగతించాలి, అభినందించాలన్నారు. భావితరాలకు స్ఫూర్తిగా, ఆదర్శంగా నిలవాలన్నారు. ఒకరికొకరు తోడుగా ఉన్నామనే సందేశం సభ్య సమాజానికి అందించాలని చెప్పారు. కార్యక్రమంలో పూర్వవిద్యార్థులు పాల్గొన్నారు.

దేవరకద్రలో అఖండభజన ప్రారంభం

దేవరకద్ర,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: దేవరకద్రలో స్థానిక కుర్వవాడలోని శ్రీ చిన్నఆంజనేయస్వామి దేవస్థానంలో శనివారం రాత్రి అఖండభజన కార్యక్రమం ప్రారంభం అయింది. మన్యంకొండ శ్రీ లక్ష్మీ వెంకటేశ్వరస్వామి రథోత్సవం సందర్భంగా ఇకనుండి ప్రతి శనివారం రాత్రి శ్రీ చిన్నఆంజనేయస్వామి దేవస్థానం వద్ద ఈ అఖండ భజన కార్యక్రమాన్ని దేవస్థానసం వద్ద నిర్వహించాలని కుర్వ పెద్దలు నిర్ణయించారు. ఈ అఖండ భజన కార్యక్రమంలో స్థానిక కరువ పెద్దలు గౌని రామాంజనేయులు, కుమ్మరి అంజనేయులు, పులివీరేష్, నట్టలి కృష్ణయ్య, కుమ్మరి నరసింహ్ములు, రాధాకృష్ణ, నట్టు రాములు, హోటల్ నరసింహ్ములు, అభిరామ్, ఆశన్న, బుడ్డ అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

భూత్పూర్ జెడ్పీహెచ్ఎస్‌లో 2008 టెన్త్ బ్యాచి పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం..!!

భూత్పూర్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : భూత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం 2008 టెన్త్ బ్యాచి విద్యార్థిని విద్యార్థుల అపూర్వ సమ్మేళనం జరిగింది. పదహారేళ్ల క్రితం కలిసి చదువుకున్న మిత్రుల్ని కలుసుకుని బ్యాచి విద్యార్థులు పొంగిపోయారు. నాటి ఉపాధ్యాయులు దేవదానం, శివాజి, వామన్‌కుమార్, రవికుమార్, జగదీశ్‌లు తమ విద్యార్థుల్ని కలిసి మురిసిపోయారు. నేడు నాటి విద్యార్థులు ఆయా రంగాలలో స్థిరపడ్డారు. పూర్వపు విద్యార్థుల్లో జహంగీర్ ఇతర విద్యార్థులున్నారు.

ఎంపి అభ్యర్థి ప్రకటనపై ఉత్కంఠ..!

మొదటి పేజీ తరువాయి భాగం..

భారీగా ఓట్లు నమోదు అయ్యే అవకాశాలు ఉంటాయని పలువురు విశ్లేషిస్తున్నారు. అదేవిధంగా నాగర్‌కర్నూల్‌పార్లమెంట్ స్థానం పరిధిలో 7 నియోజకవర్గాలలో కూడా అత్యధికంగా మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉండడంతో కాంగ్రెస్ పార్టీ నుండి మాదిగ సామాజిక వర్గానికి చెందిన ఏఐసిసి కార్యదర్శి అలంపూర్ మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్ నాలుగుసార్లు ఇదే పార్లమెంట్ నుండి పనిచేసిన మాజీ ఎంపి మంద జగన్నాథం ఇద్దరిలో ఎవరికి ఇచ్చిన మాదిగ సామాజిక వర్గం ఓట్లు కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా మారే అవకాశం ఉందని అన్నిపార్టీల శ్రేణులు చర్చించుకుంటున్నారు. మరోవైపు సీనియర్ నాయకుడు మాజీఎంపి మల్లురవి ఎంపి టికెట్ దక్కించుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి రేవంత

గద్వాల్ రైల్వే స్టేషన్ అభివృద్ధికి రూ.10 కోట్ల నిధులు

నేడు వర్చుల్‌లో ప్రధాని మోడీ పనులకు భూమి పూజ

బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ వెల్లడి

గద్వాల ప్రతినిధి ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: భారతీయ రైల్వేలలో పరివర్తనాత్మక వృద్ధిలో మరొక ప్రధాన మైలురాయిని అధిగమిస్తూ భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ 554 అమృత్‌స్టేషన్లు, రోడ్డు ఓవర్ బ్రిడ్జిలు రోడ్డు అండర్ బ్రిడ్జెస్ ఆర్‌ఓబి ఆర్‌యూబి శంకుస్థాపన ప్రారంభోత్సవం అంకితం చేయనున్నారని బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ అన్నారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో షాద్‌నగర్, జడ్చర్ల గద్వాల్ స్టేషన్‌లలో ఆధునీకరణ పనులను ప్రధాని సోమవారం ప్రారం భిస్తున్నారని ఆమె తెలిపారు. సుమారు రూ. 50 కోట్లతో అభివృద్ధి పనులకు ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. రైతుల వినియోగదారులకు ఆహ్లాదకరమైన అనుభవాన్ని ఆస్వాదించడానికి స్థానిక కళ సంస్కృతిక ప్రాధాన్యత, ఒక స్టేషన్ ఒక ఉత్పత్తి పథకం కోసం స్టాల్‌లను కేటాయించడం, సాధ్యా సాధ్యాల ప్రకారం స్టేషన్ బిల్డింగ్ స్టేషన్ బాహ్య ప్రదేశం సర్క్యులేటింగ్ ఏరియా కోసం రెండవ ప్రవేశాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. అత్యున్నత ప్లాట్ ఫారమ్‌లు, తగిన ప్లాట్‌ఫారమ్ ప్లాటర్‌ల నిర్మాణం, అధిక నాణ్యత గల పబ్లిక్ అనౌన్స్‌మెంట్ సిస్టమ్, ఎల్ఈడి ఆధారిత స్టేషన్ నేమ్ బోర్డులు, వెయిటింగ్ హాల్స్‌కు మెరుగుదలలు, రైల్వే స్టేషన్ల పునరాభివృద్ధి పనులకు అత్యంత ప్రాధాన్యత ఇస్తు అభివృద్ధి చేస్తారని డీకే అరుణ అన్నారు.

వింజమూరులో శివస్వాముల మహాపడిపూజ..

కోయిల్‌కొండ,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మండల పరిధిలోని వింజమూరు గ్రామంలో ద్వాదశి జ్యోతర్లింగాల మహా పడిపూజ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. శివస్వాముల మహా పడిపూజ కార్యక్రమానికి శివస్వాముల గురుస్వామి కనాయపల్లి గురుస్వామి శివకుమార్ ముఖ్య అతిథిగా హాజరై ద్వాదశి జ్యోతిర్లింగాల మహాపడిపూజ కార్యక్రమాన్ని ప్రారంభించారు. మెట్ల పూజా కార్యక్రమాన్ని దీపకాంతులో మెరిసిపోయే విధంగా అలంకరించారు. స్వామివారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి అభిషే కం,నైవేద్యం సమర్పించారు. జ్యోతిర్లింగాల ద్వాదశి మహాపడిపూజ కార్యక్రమానికి మండలంలోని శివస్వాములే కాకుండా ఇతర మండలాల నుంచి శివస్వాములు భారీ ఎత్తున తరలివచ్చి భజన సంకీర్తనలతో ఆడిపాడుతూ ముందుకు సాగారు. అనంతరం రాత్రికి నందికోళ్ల సేవ, అగ్నిగుండం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాన్ని తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. అనంతరం వచ్చి వెళ్లిన భక్తులకు, గ్రామస్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో గురుస్వాములు హోటల్ యాదయ్య, కృష్ణప్రభ, నాగరాజుగౌడ్, దమాయపల్లి సత్యం, గార్లపాడు చంద్రశేఖర్‌చారి, ఇబ్రహీంనగర్ నర్వ రమేష్, స్వాములు బి. యాదయ్య, హర్షవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

యువత క్రీడా రంగంలో రాణించాలి..

ఎంపిటిసి చించోడ్ అభిమన్యురెడ్డి

రాజాపూర్,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : యువత క్రీడా రంగాలలో రాణించాలని క్రీడలతో శారీరక మానసిక ఉల్లాసం స్నేహభావం పెరుగుతుందని అభిమన్యురెడ్డి పేర్కొన్నారు. ఆదివారం దొండ్లపల్లి గ్రామంలో అభిమన్యు యువసేన ఆధ్వర్యంలో ఉమ్మడి బాలానగర్, రాజాపూర్ ఆరవ మండల స్థాయి వాలీబాల్ టోర్నమెంట్‌ను యువనేత చించోడ్ అభిమన్యురెడ్డి ప్రారంభించారు. ఆయనతో పాటు రైతుబంధు మండల అధ్యక్షులు హన్మగళ్ల నర్సింలు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్ పాల్గొన్నారు. ఈ మేరకు ఎంపిటిసి అభిమన్యురెడ్డి మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని, క్రీడలతో శారీరక, మానసిక ఉల్లాసం, స్నేహభావం పెంపొందుతుందని అన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ కోట్ల ప్రశాంత్‌రెడ్డి, ఏఎంసి డైరెక్టర్ బోయ శ్రీశైలం, పాలమోని లింగం, నాగరాజ్, రంజిత్‌గౌడ్, పాలకమండలి, క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

ఎంపీ టికెట్ బీసీలకే కేటాయించాలి..

- బోయ వాల్మీకి రాష్ట్ర జేఏసీ కన్వీనర్ రాములు

జడ్చర్ల, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: బీజేపీ ప్రభుత్వం ఇటీవల వాల్మీకీ బోయలను గుర్తించి రాజ్యసభ సభ్యుడిగా బాలయోగి ఉమేష్‌నాథ్ గురూజీని ఎన్నిక చేసినందుకు హర్షం వ్యక్తం చేస్తూ మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు కూడా బీసీ అభ్యర్థికే కేటాయించాలని, బోయ వాల్మీకి రాష్ట్ర జేఏసీ కన్వీనర్ వైండింగ్ రాములు డిమాండ్ చేశారు. జడ్చర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా బీసీలకు ప్రాధాన్యత ఇస్తున్న బీజేపీ మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటును శాంతికుమార్‌కు కేటాయించాలని కోరారు. ఆయనకు సీటు కేటాయిస్తే బీసీ సమాజం అంతా ఏకమై గెలిపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఎర్ర నర్సింహ, రాచాల శ్రీనివాసులు, శంకర్,మల్లేష్, వెంకటేశ్, రంజిత్, మహేందర్, రాజు, వెంకటేశ్, స్వామి, మల్లేష్ పాల్గొన్నారు.

బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలి

అచ్చంపేట ప్రభారి కొసిరెడ్డి జగదీష్‌రెడ్డి

లింగాల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : లింగాల మండల కేంద్రంలో ఈనెల 27న జరిగే బిజెపి విజయ సంకల్ప యాత్రను విజయవంతం చేయాలని అచ్చంపేట ప్రభారి కొసిరెడ్డి జగదీష్‌రెడ్డి అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో బిజెపి మండలాధ్యక్షులు యాదగిరి సలేశ్వరం ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించి విజయ సంకల్ప యాత్రకు సంబంధించిన పోస్టర్లను విడుదల చేశారు. ఈసందర్భంగా కొసిరెడ్డి జగదీష్‌రెడ్డి మాట్లాడుతూ విజయ సంకల్ప యాత్రకు ముఖ్య అతిథిగా కామారెడ్డి జాయింట్ కిల్లర్ కాటేపల్లి వెంకటరమణారెడ్డి వస్తున్నారని తెలిపారు. మూడోసారి కూడా ప్రధాని నరేంద్రమోడీ అని, ప్రజలు నిర్ణయించుకున్నారని ఆయన తెలిపారు. రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీకి స్థానం లేదని, కాంగ్రెస్ మాటలు ఎవరు పట్టించుకోరని అన్నారు. ఈ కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మొక్తాల రేణయ్య, బిజెపి రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు మండికారి బాలాజీ, బిజెపి నేత అశోక్, బిజెపి మండల నాయకులు గువ్వని నవీన్, మహేష్, విష్ణు, శివ తదితరులు పాల్గొన్నారు.

చిన్నారెడ్డికి శుభాకాంక్షలు తెలిపిన సుహాసన్‌రెడ్డి

బిజినేపల్లి,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మాజీ మంత్రి డా. చిన్నారెడ్డి కాంగ్రెస్ నాయకులు కూచుకుల్ల సుహాసన్‌రెడ్డి ఆదివారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవలే తెలంగాణ రాష్ట్రప్రణాళిక బోర్డు వైస్ ఛైర్మన్‌గా నియమితులైన చిన్నారెడ్డిని కలిసి రాష్ట్రంలో ఉమ్మడి పాలమూరు జిల్లాను అభివృద్ధి వైపు అడుగులు వేసేలా కృషి చేయాలని కోరినట్లు సుహాసన్‌రెడ్డి తెలిపారు.

సీసీ రోడ్డు నిర్మాణాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

పెద్దమందడి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : పెద్దమందడి మండలం పామిరెడ్డిపల్లి గ్రామంలో జాతీయ ఉపాధి హామీ నిధుల నుంచి మంజూరైన సిసి రహదారి నిర్మాణాన్ని ఆదివారం ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి ప్రారంభించారు. పామిరెడ్డిపల్లి గ్రామంలో మొత్తం ఐదు స్థానాలలో 600 మీటర్ల పొడవున నిర్మించే సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.23 లక్షల నిధులు మంజూరయ్యాయని,రహదారి నిర్మాణాన్ని నాణ్యవంతంగా నిర్మించాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్,ఎంపీటీసీ ఇందిరమ్మ గ్రామ మాజీ సర్పంచ్ సిద్దయ్య,తిక్కన్న,గ్రామ నాయకులు శ్రీశైలం యాదవ్,రఘు,రామకృష్ణ రెడ్డి,నరేష్,చందు,మైబు, షౌకత్ భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

విద్యకు ఆధునిక సాంకేతికతను జోడించాలి..!!

- పాలమూరులో విద్య వెనకబాటు తనాన్ని తొలగించాలి..

- ప్రైవేట్ అన్‌ఎయిడెడ్ టెన్త్ విద్యార్థులకు డిజిటల్ బుక్స్ అందజేసిన ఎమ్మెల్యే యెన్నం..

ట్రస్మా జిల్లా ప్రత్యేక సమావేశానికి జ్యోతి ప్రజ్వలన చేస్తున్న ఎమ్మెల్యే యెన్నం

మాట్లాడుతున్న మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మాట్లాడుతున్న ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్

హాజరైన అధికారులు,ట్రస్మా నాయకులు,విద్యార్థులు వారి తల్లితండ్రులు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : మారుతున్న ట్రెండ్స్ కనుగుణంగా విద్యకు ఆధునిక సాంకేతికతను జోడించి,విద్య వెనకబాటు తనాన్ని తొలగించాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. విద్యలో వివక్షతకు తావివ్వకుండా అన్ని విధాల ప్రోత్సాహమందించాలని సూచించారు. ఆదివారం పాలకొండ శివారులోని నూతన కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రభుత్వ గుర్తింపు పొందిన ప్రవైట్ అన్ ఎయిడెడ్ పాఠశాలల టెన్త్ విద్యార్థిని-విద్యార్థులకు డిజిటల్ బుక్స్‌ను విద్యార్థులు,వారి తల్లితండ్రులకు ఎమ్మెల్యే యెన్నం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మానవవాళి ప్రగతికి విద్య ఎంతో అవసరమన్నారు. విద్య కోసం ఏటా ప్రభుత్వం లక్షల కోట్ల రూపాయలు వెచ్చిస్తోందని చెప్పారు. డిజిటల్ బుక్స్ ద్వారా టెన్త్ విద్యార్థులు తమ మేదస్సును పెంపొందించుకుని రాబోయే టెన్త్ బోర్డు పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించి భవిష్యత్తులో ఉన్నత శిఖరాగ్రాలను అదిరోహించాలని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ట్రస్మా జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ ఇంతవంకు ఏ ఎమ్మెల్యే ప్రైవేట్ పాఠశాలల పట్ల వారి సాధక బాధకాల పట్ల శ్రద్ధ చూపలేదని పాలమూరు రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందిన యెన్నం శ్రీనివాస్‌రెడ్డి ప్రభుత్వ,ప్రైవేట్ విద్యను సమాన దృష్టితో చూస్తున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే మంచి తనం,సహృదయతను ప్రతి ఒక్కరూ,ప్రతి ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు అర్థం చేసుకుంటారని అన్నారు. ప్రైవేట్ పాఠశాలల టెన్త్ విద్యార్థులకు ప్రభుత్వ టెన్త్ విద్యార్థులతో సమానంగా డిజిటల్ బుక్స్‌ను ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి పంపిణీ చేయడం హర్షింపతగ్గ అంశమని పేర్కొన్నారు. ఇందుకోసం జిల్లా ప్రైవేట్ పాఠశాలల తరఫున ఎమ్మెల్యే యెన్నంకు ప్రత్యేక ధన్యవాదాలు తెల్పుతున్నామన్నారు. ట్రస్మా పట్టణ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డి మాట్లాడుతూ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి టెన్త్ విద్యార్థులకు కల్పిస్తున్న ఈ సదవకాశాన్ని ప్రతి టెన్త్ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో డీఈఓ రవీందర్,ప్రైవేట్ పాఠశాలల జిల్లా చీఫ్ అడ్వయిజర్ లక్ష్మణ్‌గౌడ్,సీఎంఓ బాల్‌రాజ్‌లు ప్రసంగించగా,రిషి విద్యాసంస్థల కరస్పాండెంట్ వెంకటయ్య,ట్రస్మా రాష్ట్ర ఉపాధ్యక్షుడు కాంత్రికుమార్,రాష్ట్ర కార్యవర్గసభ్యుడు నరేందర్‌జీ,ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శి అయూబ్‌ఖాన్,జిల్లా లీగల్ అడ్వయిజర్ ఇందియాజ్,జిల్లా కోశాధికారి వేణుగోపాల్,పట్టణ ప్రధాన కార్యదర్శి ప్రశాంతి, కోశాధికారి రాఘవేందర్‌తో పాటు జిల్లా పలు పాఠశాలల కరస్పాండెంట్లు,విద్యార్తులు,వారి తల్లితండ్రులు పాల్గొన్నారు.

అలసిన ఉద్యోగులకు ఉపసంఘంతో ఊరట..

ప్రభుత్వ నిర్ణయంతో 317 బాధితుల హర్షం

స్వాగతిస్తున్న ఉపాధ్యాయ సంఘాలు

ఉప్పునుంతల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ఉద్యోగుల పాలిట శాపంగా మారిన 317 జిఓ అమలుతో స్థానికతను కోల్పోయి సుదూర ప్రాంతాలకు నిత్యం ప్రయాణం చేసి అలసిపోయిన ఉద్యోగులకు రాష్ట్రరాష్ట్ర ప్రభుత్వం 317 జిఓను పున: సమీక్షించుటకు మంత్రివర్గ ఉపసంఘాన్ని నియమించడం పట్ల జిఓ బాధితులు హర్షం వ్యక్తం అవుతోంది. బాధితులకు న్యాయం చేసే దిశగా ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని ఉపాధ్యాయ సంఘాలు స్వాగతిస్తున్నాయి. ఇది ఉద్యోగ ఉపాధ్యాయులకు ఊరట కలిగించే అంశంగా పేర్కొంటున్నాయి. జిఓ 317ను స్థానికతను లెక్కించకుండా ఆదరా బాదరాగా సీనియార్టీ ప్రామాణికంగా పరిగణించి ఇతర జిల్లాలకు శాశ్వత నియామకాలు ఇచ్చారు. దీంతో జూనియర్ ఉద్యోగులు తీవ్రంగా నష్టపోయారు. గత రెండు సంవత్సరాల నుండి కుటుంబాలకు దూరంగా ఉంటూ మానసిక క్షోభను అనుభవిస్తున్నామని, మరికొందరు వందల కిలోమీటర్లు ప్రతిరోజు ప్రయాణం చేసి నరకయాతనను అనుభవిస్తున్నట్లు వాపోతున్నారు. వివిధ శాఖల ఉద్యోగులు మండలంలోని కంసాని పల్లి, వెల్టూరు, పెనిమిళ్ళ, ఉప్పునుంతల తదితర గ్రామాలకు ప్రతి నిత్యం హైదరాబాద్ నుంచి రాకపోకలు కొనసాగిస్తున్నారు. పదవి విరమణకు దగ్గరగా ఉన్నవారు స్థానికంగా ఉండి వారానికి ఒకసారి కుటుంబ సభ్యులను కలుసుకోవడానికి వెళ్తున్నారు. తమ సమస్యలను విన్నవించుకోవడానికి వెళ్తున్నారు. తమ సమస్యలను విన్నవించుకోవడానికి మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేయడం శుభసూచకమని 315 జిఓ బాధితులు తెలిపారు. నాటి ప్రభుత్వం ఉద్యోగుల అభిప్రాయాలు తెలుసుకోకుండా నిర్దాక్షిణ్యంగా జిఓను అమలు చేస్తే, నేటి ప్రభుత్వం బాధితుల గోడును విన్నవించుకునేందుకు మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం గమనించదగ్గ విషయమన్నారు. స్థానికత కోసం కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో తామే స్థానికతను కోల్పోవాల్సి రావడం దారుణమని 317 బాధితులు వేదన చెందుతున్నారు. రాష్ట్రంలో ఇటీవల ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం 317 బాధితులు ఎదుర్కొంటున్న సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి మంత్రివర్గ ఉప సంఘాన్ని నియమించడంతో బాధిత కుటుంబాలలో ఆనందం వ్యక్తం అవుతుంది. నేడు బాధితులు నేరుగా తమ సమస్యలను చెప్పుకునేందుకు ప్రభుత్వం మంత్రివర్గ ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం శుభ సూచకమని బాధితులు వెల్లడించారు.

317జీఓ పున సమీక్షకు మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటుచేయడం హర్షణీ యం.రాష్ట్రంలో అన్నిఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలతో సమావేశమై వారి ప్రాతినిధ్యాలను తీసుకొని బాధితు లకు న్యాయం చేయాలని కోరుతున్నాము.

మామిళ్లసుదర్శన్,
ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి, నాగర్‌కర్నూల్

జిఓ 317 బాధితులకు న్యాయం చేయాలనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం తీసు కున్న నిర్ణయం హర్షదాయకం. మంత్రివర్గ ఉపసంఘానికి సంపూర్ణంగా సహకరించి బాధి తులకు న్యాయం చేసేందుకు కృషి చేస్తా.

శ్రీనివాస్‌గౌడ్,
పిఆర్‌టియు (టిఎస్) అధ్యక్షులు, నాగర్‌కర్నూల్

స్థానికత కోల్పోయిన ఉద్యోగ ఉపాధ్యాయుల పట్ల సానుకూలంగా స్పందించి రాష్ట్ర ప్రభుత్వం మంత్రివర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేయడం శుభదాయకం.

జటప్రోలు శ్రీనివాస్‌రెడ్డి
గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల
సంఘం అధ్యక్షులు, నాగర్‌కర్నూల్ జిల్లా

పార్టీ నిర్మాణంలో నిర్లక్ష్యమే... అసెంబ్లీ ఓటమికి కారణం...

- పార్లమెంట్ ఎన్నికల్లో పునరావృతం కావొద్దు... -మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి

నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: గత పది సంవత్సరాలుగా అభివృద్ధిపై దృష్టి సారించి పార్టీ నిర్మాణంలో కొంత నిర్లక్ష్యం చేశానని, కొన్ని చోట్ల కార్యకర్తలు నాపై అలిగి అసెంబ్లీ ఎన్నికల్లో గట్టిగా పనిచేయకపోవడం వల్లే నాగర్‌కర్నూల్ అసెంబ్లీ స్థానాన్ని బీఆర్ఎస్ పార్టీ కోల్పోయిందని, ఆ పరిస్థితి పార్లమెంట్ ఎన్నికల్లో పునరావృతం కాకుండా పార్టీ నాయకులు, కార్యకర్తలు నిబద్ధతతో పనిచేయాలని, వారికి ఎల్లప్పుడు అండగా ఉంటానని మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి అన్నారు. పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో పార్టీ కార్యకర్తలు ఎవరు అధైర్యపడవద్దని, మీకు ఏ కష్టం వచ్చిన ఎల్లప్పుడు తోడుంటానన్నారు. దొంగ మాటలు, మోసపూరిత హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ 6 గ్యారెంటీలు అమలు చేయకపోతే కాంగ్రెస్ పార్టీ నాయకులను గ్రామాల్లో తిరగకుండా ఎక్కడికక్కడ అడ్డుకొని ప్రజల్లో చైతన్యం తీసుకొని రావాలన్నారు. నాగర్‌కర్నూల్ నియోజకవర్గంలో చిన్న చిన్న విషయాలకు కేసులు పెట్టి కార్యకర్తలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలకు పాల్పడితే ఊపేక్షించేది లేదన్నారు. బీఆర్ఎస్ పార్టీకి ఉద్యమాలు కొత్త కాదని, ఇక నుంచి మనం ఉద్యమాలు చేయాల్సి వస్తుందని, కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఇటీవల ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరు బీఆర్ఎస్ కార్ యకర్తల కుటుంబాలకు పార్టీ ప్రమాద భీమా క్రింద మంజూరైన రూ.2లక్షల చెక్కులను బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు చేతుల మీదుగా బాధిత కుటుంబ సభ్యులకు అందించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు, నాయకులు బాజిరెడ్డి గోవర్ధన్‌రెడ్డి, జెడ్పీ చైర్మన్ శాంతకుమారి, రాష్ట్ర కార్యదర్శి భైకాని శ్రీనివాస్‌యాదవ్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ రజిని సాయిచంద్, ఇంతియాజ్ తదితరులు ఉన్నారు.

బీసీలు ఏకమైతేనే రాజ్యాధికారం..

అన్ని పార్టీలు పార్లమెంట్ సీటు, బిసిలకే కేటాయించాలి.. బిసిసేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ

సంఘీభావం తెలుపుతున్న నాయిబ్రాహ్మణ సంఘం సభ్యులు

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : బిసిలు ఏకమైతేనే రాజ్యాధికారం దక్కుతుందని అంతా ఒక్క తాటిపై నడవాలని బిసిసేన రాష్ట్ర అధ్యక్షుడు బూరుగుపల్లి కృష్ణ కోరారు. మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలోని నాయి బ్రాహ్మణ సేవాసంఘం జిల్లా కార్యాలయంలో బిసిసేన జిల్లా అధ్యక్షులు బాలస్వామి ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ స్థాయి బిసిసేన ముఖ్య నాయకులు సమావేశం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ బిసిలను అన్ని రాజకీయ పార్టీలు కులాలుగా విడదీసి ఓటు బ్యాంకుగా వాడుకుంటున్నాయి తప్ప అభివృద్ధి గురించి పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికలు వచ్చిన ప్రతిసారి బిసి జపం చేయడం తప్ప బిసిలకు చట్ట సభలలో ప్రాతినిధ్యం కల్పించడం లేని, సంపద సృష్టిలో ప్రజాస్వామ్య నిర్మాణంలో ముందున్న బిసిల బాగోగులు పట్టించుకోని పార్టీల జెండా మోయాల్సిన అవసరం బిసిలకు లేదని అన్నారు. బిసిసేన నాయకులందరు గ్రామస్థాయి నుండి బిసి చైతన్య సదస్సులు నిర్వహించి ప్రజలలో రాజకీయ చైతన్యం తేవాలని సూచించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మహబూబ్‌నగర్ పార్లమెంట్ సీటు బిసిలకు కేటాయించాలని, బిసిలకు సీటు కేటాయించిన పార్టీకి సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బాలస్వామి, బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కరాటే ఎత్తినె చెన్నయ్య, జిల్లా ఉపాధ్యక్షులు ఆకుల శ్రీనివాస్, నారాయణపేట జిల్లా సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు గొల్ల నరసింహులు యాదవ్, బిసిసేన నారాయణపేట జిల్లా అధ్యక్షులు సెలేటి వెంకటేష్, ఉమ్మడి జిల్లా నాయకులు భానుచందర్, ఆంజనేయులు యాదవ్, అడ్వకేట్ గిరిధర్‌గౌడ్, భానుచందర్, రామస్వామి, గొడుగు నరసింహులు, బాలస్వామి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారుడికి గాయాలు ..

గాయాలపాలైన షేక్ ఇమ్మమ్

వనపర్తి టౌన్ ఫిబ్రవరి 25 ప్రభాతవార్త: మానవత్వం చాటుకున్న 108 సిబ్బంది గుర్తుతెలియని వాహనం ఢీకొని ద్విచక్ర వాహనదారునికి గాయాలైన సంఘటన ఆదివారం కొత్తకోట మండల పరిధిలోని జాతీయ రహదారి 44 పై చోటు చేసుకుంది. స్థానికుల వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి పొద్దుటూరు కి ద్విచక్ర వాహనంపై బయలుదేరగా గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో షేక్ ఇమామ్ హుస్సేన్ కి తీవ్ర గాయాలయ్యాయి. అటుగా వెళ్తున్న వారు 108 కి సమాచారం ఇవ్వగా కడుకుంట్ల అంబులెన్స్ సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ప్రభాకర్ పైలట్ రాఘవేంద్ర క్షతగాత్రునికి చికిత్స అందిస్తూ వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అనంతరం క్షతగాత్రుని వద్ద ఉన్న 36 వేల రూపాయలు, పర్సు, ఐడి కార్డులు డా. మాళవికకు అందజేసి క్షతగాత్రుని కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. దీంతో 108 సిబ్బందిని పలువురు అభినందించారు.

మృతుడి కుటుంబానికి నవీన్ ఆర్థిక సహాయం..!!

భూత్పూర్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : భూత్పూర్ పట్టణంలోని తొమ్మిదవ వార్డుకు చెందిన చెన్నబత్తుల సవారయ్య ఆదివారం మృతి చెందగా విషయం తెల్సుకున్న వార్డు కౌన్సిలర్ తనయుడు, భూత్పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు లిక్కి నవీన్‌గౌడ్ మృతుని ఇంటికి వెళ్లి మృతుడు సవారయ్యకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబ సభ్యల్ని పరామర్శించారు. తనవంతు సహాయంగా రు.ఐదువేల ఆర్థిక సహాయం అందించారు. నవీన్ వెంట కాంగ్రెస్ కార్యకర్తలు ధనుంజయ్ యాదవ్,సాలయ్య,యార్వ రమేష్,తోకల చందు,సాయికుమార్,వై మల్లేష్, బూర్ల బాల్‌రాజ్ ఉన్నారు.

భూత్పూర్ సింగిల్ విండో మాజీ చైర్మన్‌కు మాతృవియోగం..!!

-పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి

భూత్పూర్,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : భూత్పూర్ పీఎసీఎస్ మాజీ చైర్మన్ శేర్పల్లి గ్రామానికి చెందిన నర్సింహ్మారెడ్డి తల్లి శాంతమ్మ ఆదివారం మృతి చెందగా, విషయం తెల్సుకున్న దేవరకద్ర మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి శేర్పల్లి గ్రామానికి చేరుకుని శాం

చంద్రశేఖర్ కుటుంబాన్ని ఆదుకోవాలి..

ఎవట్రోజన్ కంపెనీ ఎదుట సిఐటియు నాయకుల ఆందోళన

జడ్చర్ల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : పోలేపల్లి సెజ్‌లోని ఎవట్రోజన్ ఫార్మా కంపెనీలో పని చేసే ప్రమాదవశాత్తు చనిపోయిన కార్మికునికి కుటుంబానికి రూ. 50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్తయ్య డిమాండ్ చేశారు. నాలుగు సంవత్సరాల పాటు కంపెనీలో పని చేస్తున్న పి. చంద్రశేఖర్ (33) కుటుంబాన్ని ఆదుకోవాలని కంపెనీ ముందు ధర్నా నిర్వహించారు.అతనికి భార్యఇద్దరు పిల్లలు మైనర్లు ఉన్నారు. బిసి (వడ్డెర) కుటుంబానికి చెందిన పేద కుటుంబీకులు అతని కుటుంబాన్ని యాజమాన్యం ఆదుకోవాలని కోరారు. సెజ్ ప్రారంభంలో స్థానికులకే ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి ఇప్పుడు కార్మికులు,స్థానికులు అయితే మాత్రం కనీ సం బయోడేటా కూడా తీసుకోవడం లేదు. కంపెనీలోస్థానికుల గురించి ఉన్నాయా ఇతరరాష్ట్రాల వారికి ఉన్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. కార్యక్రమంలోసిఐటియు జిల్లాసీనియర్ నాయకులు భాగీకృష్ణయ్య,బాధితుని కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

టిఎస్ స్టడీ సర్కిల్‌లో దరఖాస్తుల ఆహ్వానం

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : ప్రభుత్వ ఆదేశాల మేరకు టిఎస్, ఎస్సీ స్టడీ సర్కిల్, మహబూబ్‌నగర్‌లో రెసిడెన్షియల్ పద్ధతిలో 5 నెలల ఫౌండేషన్ కోర్సు (గ్రూప్ 1,2, 3,4)తో పాటుగా బ్యాంకింగ్, ఆర్‌ఆర్‌బి, ఎస్ఎస్‌సి పోటీ పరీక్షల కోచింగ్‌కు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రవినాయక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో గల గ్రాడ్యుయేషన్ పూర్తి చేసిన అర్హత గల ఎస్సీ, ఎస్టీ, బిసి మైనార్టీ పిడబ్ల్యుడి అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్,ఛైర్మన్, జిల్లా ఎస్సీ స్టడీ సర్కిల్ తెలిపారు. దరఖాస్తులను డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.టిఎస్‌స్టడీ సర్కిల్.కో.ఇన్ నందు ఈ నెల 23 తేదీ నుండి మార్చి 6వ తేదీ వరకు స్వీకరించనున్నట్లు తెలిపారు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు మార్చి 10వ తేదీన ఉదయం 11 గం.లనుండి మధ్యాహ్నం 1 గం.ల వరకు మహబూబ్‌నగర్ జిల్లా కేంద్రంలో ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. అభ్యర్థులు ఏదేని డిగ్రీ ఉత్తీర్ణులై ఉండాలని, తల్లిదండ్రుల ఆదాయం రూ. 3 లక్షలకు మించరాదని, అభ్యర్థులు ఎలాంటి ఉద్యోగం లేక ఎటువంటి ఇతర కోర్సులు చదువుతూ ఉండరాదని తెలిపారు. అభ్యర్థి ఇంతకు ముందు జిల్లా స్టడీ సర్కిల్‌లలో కాని, హైదరాబాద్ ప్రధాన బ్రాంచ్ స్టడీ సర్కిల్‌లో కాని కోచింగ్ తీసుకుని ఉండరాదని తెలిపారు. పూర్తి వివరాలకు వెబ్‌సైట్ డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యుటిఎస్ స్టడీసర్కిల్.కో.ఇన్ నందు నోటిఫికేషన్ చూడవచ్చని, ఇతర సమాచారం, వివరాల కొరకు 9885929862, 8977340006, 8309657774 నంబర్‌లలో సంప్రదించాలని ఆయన ఈ ప్రకటనలో పేర్కొన్నారు.

జర్నలిజంలో సుదీర్ఘ అనుభవానికి దక్కిన గౌరవం..

టియుడబ్ల్యూజే (ఐజేయు) యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధు గౌడ్

వనపర్తి టౌన్,ఫిబ్రవరి 25,ప్రభాత వార్త : జర్నలిజం వృత్తిలో సుదీర్ఘ అనుభవం కలిగిన శ్రీనివాస్ రెడ్డికి తెలంగాణ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం సముచిత స్థానం కల్పించి గౌరవించడం శుభపరిణామని టియూడబ్ల్యూజే (ఐజేయు) జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు గుండ్రాతి మధుగౌడ్ హర్షం వ్యక్తం చేశారు.ఐజేయు యూనియన్ కు ప్రస్తుతం జాతీయ అధ్యక్షుడిగా వ్యవహరిస్తున్న శ్రీనివాస్ రెడ్డిని కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ గా నియమిస్తూ అధికారిక ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు.సొమ్ముడు,నిగర్వి,నిరాడంబరుడు అయినటువంటి శ్రీనివాసరెడ్డి ప్రతి జర్నలిస్టు పిలిస్తే పలికే వ్యక్తిత్వం కలిగిన జర్నలిస్టు నాయకుడని, గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్ గా చేసిన అనుభవాన్ని ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు.ప్రతి జర్నలిస్టుల కష్టాలను ఎరిగిన నాయకుడిని చైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శిడి మాధవరావు, యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్ రెడ్డి,కొంతం ప్రశాంత్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు బొలమోని రమేష్,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్న యాదవ్,సీనియర్ పాత్రికేయులు మల్యాల బాలస్వామి,పొర్ణరెడ్డి,ఊసన్న,పోలిశెట్టి బాలకృష్ణ,స్టాఫ్ రిపోర్టర్ రాజు,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవీన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి శివ,స్టాఫ్ రిపోర్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

జర్నలిస్టుల పక్షపాతి శ్రీనివాస్ రెడ్డి...

కలం వీరులకు మంచి రోజులు...

ఉమ్మడి జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ మాజీ ఉపాధ్యక్షులు బి.కొండన్న యాదవ్.

వనపర్తి ప్రతినిధి,ఫిబ్రవరి 25,ప్రభాతవార్త : జర్నలిస్టుల సమస్యలపై దశాబ్దాల కాలం పోరాటాలు చేస్తున్న టీయూడబ్ల్యూజే ఐజేయూ జాతీయ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్‌గా ఎంపిక కావడం హర్షించదగ్గ విషయమని ఉమ్మడి జిల్లా టీయూడబ్ల్యూజే ఐజేయూ మాజీ ఉపాధ్యక్షులు బి.కొండన్న యాదవ్ అన్నారు.తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న జర్నలిస్టుల సమస్యలు శ్రీనివాస్ రెడ్డి నాయకత్వంలో పరిష్కారమవుతాయని కలం వీరులకు మంచి రోజులు వచ్చాయని శ్రీనివాస్ రెడ్డి ఎంపిక కు కృషి చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క,రాష్ట్ర సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి లకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా మాజీ ఉపాధ్యక్షులు బి.కొండన్న యాదవ్ మాట్లాడుతూ..... సొమ్ముడు,నిగర్వి నిరాడంబరుడు అయిన శ్రీనివాసరెడ్డి ప్రతి జర్నలిస్టు పిలిస్తే పలికే వ్యక్తిత్వం కలిగిన జర్నలిస్టు నాయకుడిని,గతంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మీడియా అకాడమీ చైర్మన్‌గా చేసిన అనుభవాన్ని ప్రస్తుత తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించి తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్‌గా నియమించడం జరిగిందన్నారు.ప్రతి జర్నలిస్టుల కష్టాలను ఎరిగిన నాయకుడిని చైర్మన్‌గా నియమించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి,ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్కకు,సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి,ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి కి యూనియన్ జిల్లా అధ్యక్షుడు మధుగౌడ్,యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డి మాధవరావు,యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు నోముల రవీందర్ రెడ్డి,కొంతం ప్రశాంత్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు,బొలమోని రమేష్,ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షుడు కొండన్న యాదవ్,సీనియర్ పాత్రికేయులు మాల్యాల బాలస్వామి,పొర్ణరెడ్డి,ఊసన్న,పోలిశెట్టి బాలకృష్ణ,స్టాఫ్ రిపోర్టర్ రాజు,రాము,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు నవీన్ గౌడ్,ప్రధాన కార్యదర్శి శివ,స్టాఫ్ రిపోర్టర్లు కృతజ్ఞతలు తెలిపారు.

నరకప్రాయంగా మారిన రహదారులు..

గత పాలకుల వైఫల్యంతో అధ్వాన స్థితిలో పంచాయతీరాజ్ రోడ్లు

దృష్టి సారించాలని ఎమ్మెల్యేకు ఏకరువు పెడుతున్న మండల ప్రజలు

నిధులు మంజూరైన ప్రారంభం చేయని రామగిరి రోడ్డు

పాదచారులు నడవలేని దుస్థితిలో ఉన్న మామిళ్లపల్లి, రామగిరి

ఉప్పునుంతల,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : గత పాలకుల నిర్లక్ష్యం, నిధులు మంజూరైన ప్రారంభం కాని రోడ్డు మండలంలో అధ్వాన స్థితిలో పంచాయతీ రోడ్లు ఉన్నాయి. నిధులు మంజూరైన నేటికి పనులు ప్రారంభించకపోవడం పట్ల మండల ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ప్రస్తుతం అచ్చంపేట ఎమ్మెల్యే చిక్కుడు వంశీకృష్ణ మండలంలో అధ్వాన స్థితిలో ఉన్న పంచాయతీరాజ్ రోడ్లపై దృష్టి సారించాలని మండల ప్రజలు మొరపెట్టుకుంటున్నారు. బల్మూరు మండలం జినుకుంట స్టేజీ నుంచి పోలేపల్లి, మామిళ్లపల్లి, దాసర్లపల్లి గ్రామాల మీదగా రామగిరి వరకు ఉన్న రోడ్డు కోసం దాదాపు 6 కోట్ల వరకు నిధులు మంజూరయ్యాయి. రోడ్డు పనులు చేపట్టేందుకు టెండర్లు వేసి ప్రక్రియ పూర్తయి నెలలు గడుస్తున్నా టెండర్ దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ పనులు నేటికి ప్రారంభించకపోవడంతో ఆ ప్రాంత వాసులు ఎన్ని రోజులు ఈ నరక యాతన అనుభవించాలని వాపోతున్నారు. ఈ మార్గం గుండా మోకాళ్ల లోతు గుంతలు ఏర్పడడంతో ద్విచక్ర వాహనాలు గోతిలో పడి ప్రమాదాలు చోటు చేసుకున్న సంఘటనలు చాలా ఉన్నాయి. అదేవిధంగా గత 15 సంవత్సరాల క్రితం శ్రీశైలం, హైదరాబాద్ ప్రధాన రహదారిలోని ఈరట్వాన్‌పల్లి స్టేజీ నుండి ఈరట్వాన్‌పల్లి మీదుగా పెనిమిళ్ల వరకు పంచాయతీరాజ్ శాఖ నుండి బిటి రోడ్డు వేశారు. అప్పటి నుంచి నేటివరకు పాలకులు గాని, సంబంధిత శాఖ అధికారులు గాని కన్నెత్తి చూడకపోవడంతో రోడ్డు అధ్వానంగా ఏర్పడింది. నానాపురం చెరువు అలుగు నీరుపారే కల్వర్టు వద్ద రోడ్డు కూలిపోయిన పట్టించుకున్న పాపాన పోలేదు. గత పాలకులు నిర్లక్ష్యం చేయడంతో ఇంత అధ్వాన స్థితికి ఏర్పడిందని ఆయా గ్రామాల ప్రజలు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం ఉన్న అచ్చంపేట ఎమ్మెల్యే డా.చిక్కుడు వంశీకృష్ణ ప్రత్యేక చొరవ తీసుకుని ఈ రోడ్డు పనుల పట్ల దృష్టి సారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

ఈరట్వాన్‌పల్లి నుంచి పెనిమిళ్ల వరకు దెబ్బతిన్న బిటి రోడ్డు

తెలంగాణ రాష్ట్రాన్ని కాపాడేదే బీఆర్ఎస్ పార్టీ...

- కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల హరిగోస
- రైతులకు రూ.2లక్షల రుణమాఫీ ఎక్కడ...
- పార్లమెంటరీ ఎన్నికల్లో కారు జోరు...
- పార్లమెంట్ ఎన్నికల సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

సమావేశంలో మాట్లాడుతున్న పార్లమెంట్ ఎన్నికల సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు

సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

సన్నాహక సమావేశానికి హాజరైన ప్రజలు

అచ్చంపేట, ఫిబ్రవరి 25 ప్రభాతవార్త:కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన 60 రోజుల్లో రైతులకు హరిగోస పెడుతుందని పార్లమెంట్ ఎన్నికల సమావేశంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు దుయ్యబట్టారు. ఎన్నికల హామీలో ఇచ్చిన రూ.2లక్షల రైతు రుణమాఫీ ఎక్కడ, నిత్యం కరెంట్ కోతలతో రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. సకాలంలో రైతుబంధు డబ్బులు ఇవ్వకుండా ప్రజా పాలన ప్రభుత్వమని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను, ప్రజలను నట్టేట ముంచుతుందని ఆయన ధ్వజమెత్తారు. ఆదివారం అచ్చంపేట పట్టణంలోని బీకే ప్యాలెస్ ఫంక్షన్ హాల్‌లో నాగర్‌కర్నూల్ జిల్లా పార్లమెంటరీ సన్నాహక సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని కేసీఆర్ సాధించినప్పుడే తెలంగాణ ప్రజలందరు గెలిచారని, మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపు గెలుపే కాదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ఎన్నికల మెనిఫెస్టోలో ఇచ్చిన రూ.2లక్షల రుణమాఫీ ఎక్కడ అమలైందని, డిసెంబర్ 9న రైతులందరికి రుణమాఫీ చేస్తామని నేటికి ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అమలు చేయకపోవడం రైతులను మోసం చేయడమేనని ఆయన ఆరోపించారు. ఎన్నికల మెనిఫెస్టోలో పొందుపర్చిన 6 గ్యారెంటీల అమలు సాధ్యమేనా, గృహ జ్యోతి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కుటుంబంలో ఇద్దరికి పెన్షన్, గృహలక్ష్మి పథకం క్రింద రూ.2500ల కోసం 1.65.18కోట్ల లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారన్నారు. లంక బిందెల కొరకు అర్ధరాత్రి దొంగలు తిరుగుతారని అసెంబ్లీలో సీఎం మాట్లాడటం విడ్డూరంగా ఉందని, ఎవరి చరిత్ర ఎంటో ప్రజలకు బాగా తెలుసునని కేటీఆర్ ఘాటుగా విమర్శించారు. రాష్ట్రంలో 1.24కోట్ల గ్యాస్ లబ్ధిదారులతో పాటు కోటికి పైగా ఉన్న మీటర్ల లబ్ధిదారులు ఎదురు చూస్తున్నారని, 100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేయకపోతే ప్రజల పక్షాన ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామన్నారు. ఇంట్లో వాహనాలు, విలువైన వస్తువులు ఉంటే 6 గ్యారెంటీ పథకాలకు అనర్హులని, తెల్లరేషన్ కార్డు కలిగిన వారికి మాత్రమే పథకాలు అందుతాయని ప్రజలను భయభ్రాంతులకు కాంగ్రెస్ పార్టీ గురి చేస్తుందని ఆయన ఎద్దేవా చేశారు. గెలువక ముందు ఎలాంటి అంక్షలు విధించకుండా, గెలిచిక పథకాల అమలుకు ఎక్కడికక్కడ అంక్షలు విధించడం హేయమైన చర్య అని ఆయన అభివర్ణించారు. గతంలో పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించని జాతీయ పార్టీ బీజేపీ, అదే క్రమంలో మరో జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి జిల్లాలోని ప్రాజెక్టులను ఢిల్లీలోని కృష్ణ మేనేజ్మెంట్‌కు తాకట్టు పెట్టే విధంగా ప్రయత్నాలు కొనసాగిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో కారు జోరు పెంచిందని, కాంగ్రెస్ ప్రభుత్వం భయభ్రాంతులకు గురి చేస్తే బీఆర్ఎస్ కార్యకర్తలు ఎవ్వరు అధైర్యపడవద్దని, కాంగ్రెస్ దాడులను ప్రతి దాడులతో ఎదుర్కొందామని కేటీఆర్ భరోసా కల్పించారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే గువ్వల బాలరాజు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణానికి కేటీఆర్ వస్తుంటే అచ్చంపేటలో అడ్డుకుంటామని అవాస్తవ ఆరోపణలతో అడ్డుకునే ప్రయత్నాలు చేయడం, బీఆర్ఎస్ పార్టీపై బురదజల్లే నిందలు వేస్తే చూస్తూ ఊరుకోమని ఆయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత బీఆర్ఎస్ పార్టీ నాయకులను భయభ్రాంతులకు గురి చేసి దాడులకు పూనుకోవడం హేయమైన చర్య అని ఆయన అన్నారు. గెలుపోటములు శాశ్వతం కాదని, ప్రజలకు మనం చేసిన సేవలే శాశ్వతంగా గుర్తుంటాయన్నారు. కేసీఆర్ సహయ సహకారాలతో నియోజకవర్గంలో వందలాది కోట్ల రూ॥లతో గ్రామాలను అభివృద్ధి చేశామన్నారు. అచ్చంపేట ప్రాంతంలో 70వేల ఎకరాలకు నీరు పారే విధంగా భారీగా నిధులు మంజూరు చేసి నూతన ప్రాజెక్టులకు శంకుస్థాపనలు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. అచ్చంపేట ప్రాంతంలో పేద ప్రజలకు వైద్యం అందుబాటులో వచ్చే విధంగా అచ్చంపేట పట్టణంలో 100 పడకల ఆసుపత్రిని నిర్మించి ఈ ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారెంటీలను ఖచ్చితంగా అమలు చేయాలని, లేకపోతే బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామన్నారు. మీ తాటాకు చప్పుట్లకు భయపడే నైజాం మా పార్టీది కాదన్నారు. సన్నాహక సమావేశంలో బాజీరెడ్డి గోవర్ధన్, జెడ్పీ చైర్మన్ శాంతకుమారి, మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నరసింహగౌడ్, కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం, నాయకులు రాజేశ్వర్‌రెడ్డి, లోక్యానాయక్, జెడ్పీటీసీ రాంబాబు, గోపాల్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

భవిష్యత్తు నిర్మాణాలను తయారు చేసే బాధ్యత మనదే..

మహబూబ్‌నగర్‌లో 50 గ్రంథాలయాలు ప్రారంభిస్తాం

ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

ఐడిఓసిలో విద్యార్థులకు డిజిటల్ పుస్తకాల పంపిణీ

విద్యార్థులకు డిజిటల్ పుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : భవిష్యత్తు నిర్మాతలను తయారు చేసే బాధ్యత మనపై ఉందని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి చెప్పారు. విద్యా యాత్రలో భాగంగా ఆదివారం సమీకృత జిల్లా అధికారుల సముదాయం, (ఐడిఓసి), జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో జరిగిన విద్యాయాత్ర కార్యక్రమంలో ఎమ్మెల్యే ఆత్మీయ కానుకను తన సొంత నిధులతో 2డి/3డి అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను ప్రైవేట్ పాఠశాలల్లో చదివే పదవ తరగతి విద్యార్థులకు అందించి ఆయన మాట్లాడారు. అంతకు ముందు అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్ క్యూఆర్ కోడ్ ద్వారా వినియోగించే విధానాన్ని స్వయంగా విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు ఎమ్మెల్యే స్వయంగా వివరించారు. భవిష్యత్తులో సెల్‌ఫోన్ టీచర్ అయ్యే అవకాశం ఉందని పాఠశాల విద్య తర్వాత ఎక్కువ శాతం ఆన్‌లైన్ ద్వారానే విద్యనభ్యసించే అవకాశం ఉందని ఆయన చెప్పారు. పరీక్షలకు సమయం తక్కువగా ఉంది కాబట్టి ఈ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్‌ను రివిజన్ కోసం ఉపయోగించుకోండని ఆయన చెప్పారు. విద్యార్థులను ఒత్తిడికి గురి కాకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని, వారు సాధించే మార్కులు ప్రధానం కాదని, మూడు గంటల పరీక్షల్లో వారి నైపుణ్యాన్ని ప్రదర్శించే అవకాశం తక్కువని, అందుకే విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాన్ని వెలికి తీసి సమాజానికి ఉపయోగపడే విధంగా విద్యార్థిని తయారు చేయాలని ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు సూచించారు. ఇంటర్ విద్యాభ్యాసం కోసం సుదూర ప్రాంతాలకు పోవాల్సిన అవసరం లేదని, మహబూబ్‌నగర్‌లో కూడా మంచి కళాశాలలు ఉన్నాయని, రెండు సంవత్సరాల విలువైన సమయాన్ని జీవితంలో నష్టపోకుండా ఇంటర్ విద్యను ఇక్కడ తల్లిదండ్రుల సంరక్షణలో ఉండి చదువుకుంటే ఒత్తిడిని జయించవచ్చని ఆయన చెప్పారు. సోషల్ వెల్ఫేర్ పాఠశాల విద్యార్థి మలావత్ పూర్ణ, క్రీడాకారిణి పివి సింధు లాంటి వారిలాగా విద్యార్థులను మీ పాఠశాల నుంచి కూడా తయారు చేయడంలో దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. వచ్చే విద్యా సంవత్సరం నుంచి 50 గ్రంథాలయాలను మహబూబ్‌నగర్‌లో విద్యార్థుల కోసం ఏర్పాటు చేస్తున్నామని ఆయన తెలిపారు. బేసిక్ ప్రాక్టీస్ పాఠశాలలో చదువుతున్న 50 మంది విద్యార్థులను త్వరలో హైదరాబాద్‌లోని సాఫ్ట్‌వేర్ కంపెనీ సందర్శించే ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అనంతరం విద్యార్థులకు 2డి 3డి అనిమేటెడ్ డిజిటల్ కంటెంట్ స్టడీ మెటీరియల్స్ అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి రవిందర్, మహబూబ్‌నగర్ మున్సిపల్ ఛైర్మన్ ఆనంద్‌గౌడ్, సిఎంఓ బాలుయాదవ్, ఎఎంఓ శ్రీనివాస్, హన్వాడ మండలం ఎంఈఓ రాజునాయక్, తెలంగాణ స్కూల్స్ రికగ్నిషన్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్, పట్టణ అధ్యక్షుడు వంశీమోహన్‌రెడ్డి, సభ్యులు లక్ష్మణ్‌గౌడ్, నరెందర్, జి. కృష్ణయ్య, రిషి వెంకటయ్య, మోహన్‌రెడ్డి, వివిధ పాఠశాలల విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పాదిఖానాను ఉపయోగంలోకి తెద్దాం....

షాదీఖానాను ఉపయోగంలోకి తెద్దామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 1999వ సంవత్సరం నిర్మాణం చేసిన ఉర్దూగర్/షాదీఖానా ఫంక్షన్‌హాల్‌లోను ఆదివారం ఎమ్మెల్యే ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి పాండు, మైనార్టీ నాయకులతో కలిసి, షాదీఖానాను పరిశీలించారు. షాదీఖానా శిథిలావస్థలకు గల కారణాలను ఎస్సీ సంక్షేమశాఖ అధికారి పాండును అడిగి తెలుసుకున్నారు. పట్టణం నడిబొడ్డున ఉన్నటువంటి ఈ షాదీఖానాను అన్ని రకాలుగా రిపేర్ చేసి మళ్లీ ప్రాచుర్యంలోకి తెస్తే ఎందరికో పేదలకు ఉపయోగకరంగా ఉంటుందని ఎమ్మెల్యేకు పలువురు మైనార్టీ నాయకులు వివరించారు. పట్టణంలో నడిబొడ్డున ఉన్న షాదీఖానాను నిరుపయోగంగా ఉంచడం శోచనీయమని, ఇన్నాళ్లు ఎందుకు పట్టించుకోలేదని ఆయన జిల్లా ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి ప్రశ్నించారు. మంచి ప్రణాళికలు సిద్ధం చేసి షాదీఖానాను రిపేరు చేసి అన్ని వసతులతో ఏర్పాటు చేసుకుందామని, పేదలకు ఉపయోగపడే విధంగా వినియోగంలోకి తెద్దామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షేమశాఖ అధికారి పాండు, మైనార్టీ నాయకులు అవాజ్‌బీన్ అహ్మద్, జనరల్ ఆసుపత్రి అభివృద్ధి కమిటి సభ్యులు సాదుల్లా, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్ యాదవ్, హనీఫ్ అహ్మద్, షోయబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దాం

పార్టీకి పూర్వ వైభవం తీసుకొద్దామని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షులు మహేందర్, కార్యనిర్వాహక అధ్యక్షులు చెన్నయ్య, ప్రధాన కార్యదర్శి రాజునాయక్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన వారిని అభినందిస్తూ, మండలంలోని ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసేందుకు కృషి చేయాలని, దిశానిర్దేశం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మరెపల్లి సురెందర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

మట్టిలో మాణిక్యాలెన్నో:ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు క్రికెట్ టోర్నమెంట్ విజేతలకు

బహుమతులు అందజేత

హాజరైన సిడబ్ల్యుసి

ప్రత్యేక ఆహ్వానితుడు చల్లా వంశీచంద్‌రెడ్డి

విజేతలకు బహుమతులు అందజేస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి, చల్లా వంశీచంద్‌రెడ్డి

మహబూబ్‌నగర్ బ్యూరో,ఫిబ్రవరి 25 ప్రభాతవార్త : మహబూబ్‌నగర్ మట్టిలో ఎన్నో మాణిక్యాలు ఉన్నాయని, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పాలమూరు క్రికెట్ టోర్నమెంట్ ముగింపు సమావేశానికి ముఖ్య అతిథిగా సిడబ్ల్యుసి ప్రత్యేక ఆహ్వానితులు చల్లా వంశీచందర్